



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 113 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 15 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-





పాఠకులకు, ప్రకటనకర్తలకు

**సంక్రాంతి, కనుమ**

శుభాకాంక్షలు....

శుక్రవారం, శనివారం పత్రికకు సెలవు. పునఃదర్శనం ఆదివారం.

**కె.సునీల్ జాన్‌కుమార్,**
ఎడిటర్, విశ్వం వాయిస్ మీడియా నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్




## నారావారి పల్లెలో
# ఘనంగా భోగి వేడుకలు

**కుటుంబ సమేతంగా పాల్గొన్న ముఖ్యమంత్రి - సాంప్రదాయాల సౌందర్యాన్ని చాటిన వేడుకలు**



**నారావారిపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** నారావారిపల్లెలో నిర్వహించిన భోగి వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొనగా, ప్రజల మధ్య సంప్రదాయ ఉత్సాహం వెల్లివిరిసింది. ముఖ్యమంత్రి భోగి వేడుకల్లో పాల్గొని గ్రామస్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయ గీతాలు, వేషధారణలు, ప్రదర్శనలు గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి. పండగ సందర్భంగా చిన్నారులు, మిగతా .. 2లో..

తెలుగు ప్రజలకు
# మోదీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసానికి నాంది పలికే పండుగ**
**- అన్నదాతల శ్రమకు నమస్కారం**



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు ఉత్తరాయణ గమనంలోకి ప్రవేశించే ఈ శుభ సందర్భంగా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసం, ఆనందం, సుభిక్షత నిండాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ భారతీయ సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానం కలిగిన పర్వదినమని ప్రధాని పేర్కొన్నారు. ప్రకృతి, మనిషి మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ పండుగ సమాజంలో ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సూర్యుని ఉత్తరాయణ గమనం కొత్త ఆరంభాలకు సంకేతంగా నిలుస్తుందని తెలిపారు. అన్నదాతల శ్రమకు నమస్కరిస్తూ, దేశ ఆహార భద్రతకు రైతులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని ప్రధాని మోదీ మిగతా .. 2లో..

# ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన మిగతా .. 2లో..

# సంక్రాంతి నుంచైనా జగన్ బుద్ధి మారాలి

**కూటమి పాలనతో ప్రజల్లో మరింత ఆనందం - ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తోంది**
**అసూయతో రగిలిపోతున్న జగన్ : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**పెనుకొండ/శ్రీసత్యసాయి, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలవుతున్న సంక్షేమాన్ని చూసి జగన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని, ఈ భోగి నుంచైనా ఆయన బుద్ధి మారాలని ఆకాంక్షించారు. బుధవారం పెనుకొండ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా .. 2లో..

# ఏపీలో జోరుగా కోడిపందేలు..
**బరుల వద్ద కోలాహలం**



**విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా సాగుతున్నాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం మిగతా .. 2లో..

# 16న శ్రీవారి పార్వేట ఉత్సవం..
**ఆర్జిత సేవల రద్దు**



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీవారి పార్వేట ఉత్సవం ఈనెల 16న కనుమ రోజు వైభవంగా జరగనుంది. అదేరోజున గోదా పరిణయోత్సవం నిర్వహిస్తారు. ఉదయం 5.30 నుంచి 6.30 గంటల మధ్య ఆండాళ్ అమ్మవారి మిగతా .. 2లో..

## గొల్లపూడిలో అంగరంగ వైభవంగా
# సంక్రాంతి సంబరాలు

**భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించడం**
**తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు**
**సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి మిగతా .. 2లో..

## సైబర్ అభద్రత..
# ఆదాయ అసమానతలు..
**భారత్‌కు ముప్పులివే..**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఒకవైపు వివిధ దేశాలపై అమెరికా ఎడాపెడా సుంకాలు విధిస్తోంది. మరోవైపు సైబర్ నేరాలు, తప్పుడు సమాచార వ్యాప్తి ప్రజలకు సవాల్‌గా మారాయి. ఈ పరిణామాల నడుమ.. 2026కు సంబంధించి 'భౌగోళిక ఆర్థిక ఘర్షణల'ను ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో డబ్ల్యూఈఎఫ్ సమావేశాల మిగతా .. 2లో..

# రైళ్లలో 'కొత్తగా' టీ, కాఫీ విక్రయాలు



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైళ్లలో టీ, కాఫీ విక్రయాలకు నూతన విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చామని వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా బుధవారం తెలిపారు. ఇన్నాళ్లు మిగతా .. 2లో..

## నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్
# 81వ రోజు ప్రజాదర్బార్

**పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలు**
**ప్రజల నుంచి వినతులు స్వీకరణ**
**సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ**



**నారావారిపల్లె, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగి వేళ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్.. వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు మిగతా .. 2లో..

## మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో
# కేసు నమోదు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి తలసాని చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రవికిరణ్ దేవులపల్లి మిగతా .. 2లో..




(మొదటిపేజీ తరువాయి)

## నారావారిపల్లెలో ఘనంగా భోగి వేడుకలు

పెద్దలు అందరూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాతదాన్ని వదిలి కొత్తదాన్ని ఆహ్వానించే భావనకు ప్రతీకగా భోగి పండుగ గ్రామంలో ఐక్యతను, ఆనందాన్ని పెంచిందని స్థానికులు తెలిపారు. సాంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, గ్రామీణ జీవన విధానాన్ని నిలబెట్టే వేడుకలుగా భోగి ఉత్సవాలు నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

### తెలుగు ప్రజలకు

## మోదీ సంక్రాంతి శుభాకాంక్షలు

అన్నారు. రైతుల కృషి వల్లనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, వారి సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి, ఏకత్వ స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా వెలుగులు నింపాలని, కుటుంబ సభ్యులందరూ ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు. చివరిగా తెలుగు ప్రజలందరికీ, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి

అవసరం లేనేలేదన్నారు. "శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని పవన్ పేర్కొన్నారు.

## సంక్రాంతి నుంచైనా జగన్ బుద్ధి మారాలి

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆర్డీవో ఆనందరావు పాల్గొన్నారు.ఎద్దుల బండ్ల పోటీలు, ముగ్గుల పోటీలను, ఇతర క్రీడలను మంత్రి వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. కుటుంబ సభ్యుల నడుమ సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. పంట చేతికొచ్చిన సమయమని, రైతులు ఉత్సాహంతో సంక్రాంతిని జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సంక్షేమ, అభివృద్ధి పాలనతో ప్రజల మరింత ఆనందంగా ఉన్నారన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఉన్న ఏపీకి భారీగా పెట్టుబడులు తరలొస్తున్నాయన్నారు. ప్రజలంతా ఆనందంగా ఉన్నా, ఒకరు మాత్రమే అసూయతో రగిలిపోతున్నారంటూ జగన్ పై ఆమె విమర్శలు గుప్పించారు. కొత్తదనాన్ని ఆహ్వానించడమే భోగి ఉద్దేశమని, ఈ పండగ నుంచైనా జగన్ బుద్ధి మారాలని కోరుకుంటున్నట్లు మంత్రి సవిత అన్నారు. అంతకుముందు మంత్రి సవిత సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి క్యాంపు కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకూ ఎద్దుల బండిలో భారీ ర్యాలీగా వచ్చారు.

**ఘనంగా సంక్రాంతి సంబరాలు**

పెనుకొండ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సంక్రాంతి ఘనంగా జరిగాయి. వందలాది మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. మహిళలు అందమైన రంగవల్లులను అలంకరించారు.గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు అకట్టుకున్నాయి. ఎద్దుల బండ్ల పోటీలు, ఇతర క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహం పాల్గొన్నారు. మంత్రి సవిత క్రీడాకారులను ప్రోత్సహించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న శ్రీదేవికి రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పద్మావతికి రూ.5 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన అనసూయకు రూ.5 వేలు అందజేశారు. ఇద్దరికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి కానుకగా బహుమానాలు అందజేశారు. క్రీడలతో పాటు కోలాటం, చెక్కల భజన, గోరెవయ్యాల నాట్యం, పొట్టేళ్ల పందాలు, గాలిపటం ఎగరవేయడం, డోలు ప్రదర్శన వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీలో జోరుగా కోడిపందేలు..

నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు.

## 16న శ్రీవారి పార్వేట ఉత్సవం..

మాలలను పెద్దజీయర్ మఠం నుంచి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకువెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మలయప్ప, శ్రీకృష్ణ స్వామివార్లు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఆస్థానం, పార్వేట పూర్తయ్యాక స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.

### గొల్లపూడిలో అంగరంగ వైభవంగా

## సంక్రాంతి సంబరాలు

అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగి వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ.. రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసుపుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. అదే భావంతో రైతులు తమ బాధాకర అనుభవాలకు ముగింపు పలుకుతూ కొత్త నమ్మకం, భరోసాతో ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. సంక్రాంతి పండుగకు వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకి వచ్చి పండుగ చేసుకుంటారన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలామంది రైతులు పట్టాదారు పుస్తకాల విషయంలో క్షోభ పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం రాజముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాలు అందిస్తుందన్నారు. రైతులు పాత పట్టాదార్ పాస్ పుస్కకాలను బోగి మంటల్లో వేసి పండుగ జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పాలనను అందిస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులను 24 గంటల్లో రైతు ఖాతాల్లో వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.. రాష్ట్రంలో యువతీయువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తుందన్నారు. తెలుగు ప్రజల జీవితాల్లోని కష్టాలు భోగి మంటల్లో దగ్ధమై, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి వెల్లివెరియాలని ఆకాంక్షించారు.. అందరి మనోభావాలను గతంలో దెబ్బతీసారని.. అలాంటి ఆలోచనలు మంటల్లో కాలిపోవాలని ఆశిస్తున్నానని మంత్రి కొలుసు పార్థసారధి తెలియజేసారు. శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ శాంతి, సుస్థిరతలతో సంక్రాంతి జరుపుకుంటున్నారు. భోగి మంటల్లో పాత పుస్తకాలను వేసి భోగి పండుగను జరుపుకుంటున్నారన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబంలో పండుగ వెలుగులు నిండాలని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు. ముందుగా గొల్లపూడి వన్ టౌన్ సెంటర్ లో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లు కలిసి సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించారు.

### సైబర్ అభద్రత..

## ఆదాయ అసమానతలు..

సందర్భంగా తన వార్షిక 'అంతర్జాతీయ నష్ట ప్రమాద నివేదిక'ను విడుదల చేసింది. 1,300 మంది ప్రముఖులు, ఆయా రంగాల నిపుణులను సర్వే చేసి దీన్ని రూపొందించింది. భారత్ విషయంలో వచ్చే రెండేళ్లలో 'సైబర్ అభద్రత'ను అతిపెద్ద ముప్పుగా తెలిపింది. 2026కు సంబంధించి అంతర్జాతీయంగా భౌగోళిక ఆర్థిక ఘర్షణలు, సాయుధ ఘర్షణలు, విపత్కర వాతావరణ పరిస్థితులు, సామాజిక విభజన, తప్పుడు సమాచార వ్యాప్తిలను మొదటి ఐదు తీవ్ర ముప్పులుగా పేర్కొంది. వచ్చే రెండేళ్లలో భౌగోళిక ఆర్థిక ఘర్షణలను అతిపెద్ద ముప్పుగా తేల్చింది. దీంతోపాటు తప్పుడు సమాచార వ్యాప్తి, సామాజిక విభజన, విపత్కర వాతావరణ పరిస్థితులు, సాయుధ ఘర్షణలను స్వల్పకాలిక ముప్పులుగా వర్గీకరించింది.

అలా చేస్తే.. గ్రీన్‌లాండ్‌కే సమస్య: ట్రంప్ హెచ్చరిక

వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా పరిగణించింది. జీవవైవిధ్య నష్టం-పర్యావరణ వ్యవస్థ పతనం, భూమి ఆవరణ వ్యవస్థల్లో మార్పులు, తప్పుడు సమాచార వ్యాప్తి, ఏఐ సాంకేతికతల ప్రతికూల ఫలితాలను దీర్ఘకాలిక ముప్పులుగా పేర్కొంది. భారత్ విషయానికొస్తే.. సైబర్ అభద్రత, ఆదాయ అసమానతలు, సామాజిక భద్రత- ప్రజాసేవలు సరిపడా అందుబాటులో లేకపోవడం, ఆర్థిక క్షీణత వంటివి తీవ్ర ముప్పులుగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ.. భారత్‌కు చెందిన 'యూపీఐ'ను మంచి ఉదాహరణగా పేర్కొంది.

## రైళ్లలో 'కొత్తగా' టీ, కాఫీ విక్రయాలు

స్టీల్ ఫ్లాస్కుల్లో తీసుకొచ్చి, కప్పుల్లో పోసే విధానం ఇబ్బందిగా ఉండడంతో పాటు, అపరిశుభ్రంగా ఉంటుందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేలా సిబ్బందికి ప్రత్యేకంగా తయారు చేసిన డ్రెస్‌లో థెర్మో కంటైనర్లు అమర్చామన్నారు. వాటిల్లో ఫ్లాస్క్, కప్పులు ఉంచి... టీ, కాఫీలు విక్రయించేలా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత, మిగిలిన రైళ్లలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 5 లీటర్ల సామర్థ్యం ఫ్లాస్క్‌తో ఒకేసారి 35 మందికి టీ, కాఫీ ఇచ్చే వీలుంటుందన్నారు.

### నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్

## 81వ రోజు ప్రజాదర్బార్

స్వీకరించారు. వారసత్వంగా తమకు సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిరుమలలో అంగప్రదక్షిణ భక్తులకు ఆఫ్ లైన్ ద్వారా టోకెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న ఆన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షిణ భక్తబృందం' ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. చిత్తూరు జిల్లా నింద్రమండలం, కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని బి.శ్రీనివాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో 150 ఎస్టీ ఎరుకుల కుటుంబాలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, ఆయా కుటుంబాలకు ఒకే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆఫీసర్లకు ఇతర ఉద్యోగుల మాదిరిగానే వైద్య సదుపాయంతో పాటు శ్రీవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్ సూపర్ వైజర్లు, పార్ట్ టైం సూపర్ వైజర్లకు డీఈఎస్ విభాగంలో తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్స్ అసోసియేషన్(ఏపీఈఎస్ సీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. వారసత్వంగా సంక్రమించిన తమ రెండెకరాల భూమిని ఆన్ లైన్ లో నమోదు చేసి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె.పార్వతి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.

### మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో

## కేసు నమోదు

పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఆర్ నగర్ పోలీసులు తెలిపారు.

## కాలుష్యానికి దూరంగా.. పర్యావరణానికి దగ్గరగా..

భోగి పండుగ సంప్రదాయంలో పాత వస్తువులను మంటల్లో వేయడం సాధారణం. అయితే దీనివల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోంది. విశాఖపట్నంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆవు పేడ పిడకలతో పర్యావరణహిత భోగిని నిర్వహించింది. ప్లాస్టిక్, టైర్లు కాకుండా, కాలుష్యరహిత భోగి మంటలతో సంప్రదాయాన్ని పాటిస్తూనే, పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ వేడుక పిలుపునిచ్చింది. సాధారణంగా భోగి పండుగ అనగానే ఇంట్లో ఉన్న పాత సామాన్లన్నీ.. భోగి మంటల్లో పడేస్తాం. పాతదనానికి స్వస్తి చెప్పి కొత్తదనానికి జీవితాల్లో ఆహ్వానిస్తాం. భోగి పండుగ రోజున పాత, పనికిరాని వస్తువులను అగ్నిలో వేసి.. కొత్త జీవితానికి స్వాగతం పలుకుతాం. దీని ద్వారా చెడును త్యజించి, మంచిని స్వీకరిస్తాం. ఈ భోగి అగ్ని చుట్టూ చేరి చలి కాచుకోవడంతో పాటు.. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించబోయే ముందు ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుకోవడం సాంప్రదాయం. పాత వస్తువులు, చెడు అలవాట్లు, కష్టాలను భోగి మంటల్లో వేసి దహించడం ద్వారా వాటిని త్యజించడం ద్వారా కొత్త జీవిత ప్రయాణానికి, సానుకూల శక్తితో ముందుకు సాగడానికి శ్రీకారం పుట్టడానికి పరిస్థితులు కల్పించుకోవడం ఆనవాయితీగా

**కట్టెలు, కర్రలు లేకుండా భోగీ మంటలు**



వస్తోంది. అయితే ఈ భోగి మంటల్లో.. పాత వస్తువులు వేసే క్రమంలో వాటి నుంచి వెలువడే పొగ పర్యావరణంలో కలిసిపోతుంది. భోగిమంటల్లో ప్లాస్టిక్ కవర్లు, టైర్లు వేసి నిప్పు పెట్టడం వల్ల భారీగా కాలుష్యం వెలువడుతోంది. విశాఖ లాంటి నగరాల్లో ఇప్పటికే గాలి నాణ్యత.. తగ్గిపోతుంది. ఈ క్రమంలో నివారణ చర్యలు చేపడుతోంది అధికార యంత్రాంగం. అయితే పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత. ఈ క్రమంలో ఏటా గో ఆధారిత వ్యవసాయ రైతు సంఘం ఆధ్వర్యంలో పర్యావరణహిత భోగిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

**పర్యావరణహిత భోగి అంటే..**

విశాఖ బీచ్ రోడ్ లో పర్యావరణహిత భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఒక లక్ష ఒకటి ఆవు పేడ పిడకలతో సాంప్రదాయ బద్ధంగా భోగి మంటలు వేశారు. కట్టెలు, కర్రల జోలికి పోకుండా.. పర్యావరణానికి హానిచేయని ఆవు పేడతో చేసిన పిడకలు, ఆవు నెయ్యి, హారతి కర్పూరం తో భోగి మంటలు వేశారు. తద్వారా పర్యావరణానికి మేలు చేసేలా భోగి వేడుకలు నిర్వహించారు. పర్యావరణహిత భోగికి విశేష స్పందన లభించింది. భారీగా భోగి వేడుకల్లో పాల్గొన్నారు జనం. ఈ వేడుకలకు సిపి శంఖబ్రత బాగ్చి హాజరయ్యారు. భోగి పండగ విశిష్టత, సాంప్రదాయ పర్యావరణహిత భోగిపై పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లలకు భోగి పళ్ళు వేసి ఆశీర్వదించారు. పర్యావరణహితంగా భోగిని జరుపుకోవడం మంచి సాంప్రదాయమన్నారు సీపీ. తన జీవితంలో ఎప్పుడూ ఎటువంటి భోగి వేడుకలు తాను చూడలేదని అన్నారు. విశాఖలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి భోగి వేడుకల్లో నిర్వహించడం ఆ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలంటు..సాంప్రదాయబద్ధంగా భోగి వేడుకలు నిర్వహిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. విశాఖను కాలుష్యం నుంచి కాపాడుకుందాం అంటూ పర్యావరణహిత భోగి వేడుకల్లో పాల్గొన్న వారంతా పిలుపునిచ్చారు.

### కొత్త అల్లుడికి సంక్రాంతి మర్యాదలు..

## 158 వంటకాలతో విందు



**విశ్వం వాయిస్ న్యూస్ :** సాధారణంగా గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగకు వచ్చిన కొత్త అల్లుళ్లకు భారీ విందుతో అత్తమామలు ఘనమైన మర్యాదలు చేయడం చూస్తుంటాం. ఇప్పుడా సంప్రదాయం గుంటూరు జిల్లాలోనూ ప్రారంభమైంది. తెనాలికి చెందిన వందనపు మురళీకృష్ణ దంపతులు తమ కుమార్తె మౌనిక వివాహం గత ఏడాది రాజమండ్రివాసి శ్రీదత్తతో జరిపించారు. తొలి సంక్రాంతికి తమ ఇంటికి వచ్చిన అల్లుడికి మురళీకృష్ణ దంపతులు.. 158 రకాల పిండి వంటలతో విందు భోజనం ఏర్పాటు చేశారు. అత్తమామలు ఏర్పాటు చేసిన విందు, అతిథి మర్యాదలపై అల్లుడు శ్రీదత్త సంతోషం వ్యక్తం చేశారు.

## ఏపీ అభివృద్ధిలో వేగమే కీలకం: మంత్రి లోకేశ్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వేగమే అభివృద్ధికి కీలకమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే అనుమతుల నుంచి గ్రౌండ్ యాక్షన్‌కి వచ్చిన భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు అనంతపురంలో ముందుకు సాగుతోందని తెలిపారు. రాజవీజు గ్రూప్ ఏర్పాటు చేస్తున్న 400 మెగావాట్ల సోలార్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ఆమోదం తెలిపిందన్నారు. గ్రిడ్ విశ్వసనీయతను పెంచడంలోనూ, భారత్ స్వచ్ఛ ఇంధన లక్ష్యాలను వేగవంతం చేయడంలోనూ ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా నిలుస్తోందని లోకేశ్ పేర్కొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## కాకాణి పాదయాత్ర... సర్వేపల్లి రాజకీయం హీటెక్కింది..!

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియఅబశ్రీశ్రీర్ నాయఅబశ్రీశ్రీకుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియఅబశ్రీశ్రీర్ నాయఅబశ్రీశ్రీకుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. తన నియోజకవర్గంలో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా కూడా ఆయన పాదయాత్ర చేయనున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. దీనికి పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా లభించినట్టు తెలుస్తోంది. నిజానికి సర్వేపల్లి నియోజకవర్గంలో అప్రతిహతంగా విజయం సాధించిన గోవర్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. నిజానికి ఆయన పోటీ చేసిన తరువాత ఓడిపోవడం అన్నది గత ఎన్నికల్లోనే కనిపించింది.

ఈ నేపథ్యనికి తోడు ఆయనపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. దీంతో రాజకీయంగా సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి గ్రాఫ్ తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో తిరిగి ఆయన పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో 60 ఏళ్ల వఅబశ్రీశ్రీయఅబశ్రీశ్రీసులో ఆయన పాదయాత్రకు సిద్ధమవుతున్నారని సఅబశ్రీశ్రీమాచారం. దీనికి పార్టీ అధిష్టానం నుంచి కూడా అనుమతి లభించినట్టు తెలుస్తోంది. గ్రామీణ స్థాయిలో తనను తాను నిలబెట్టుకోవడం కోసం, తన గ్రాఫ్ ను పఅబశ్రీశ్రీటిష్టపరుచుకోవడం కోసం గోవర్ధన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.

సంక్రాంతి అనంతరం దీనిపై ఒక స్పష్టమైన ప్రకటనను ఆయన చేయనున్నట్టు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. వాస్తవానికి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అప్పట్లో పెద్దగా ఎటువంటి ఆరోపణలు లేని గోవర్ధన్ రెడ్డి వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాతే ఆయనపై పలు విషయాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు బలమైన కూటమి ప్రభావంతో గత ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల నాటికి తనను తాను నిలబెట్టుకోవడం కోసం పాదయాత్ర చేయడం ద్వారా తన గ్రాపును పటిష్ట పరచుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

రెడ్ల కోసమేనా.. ?

గోవర్ధన్ రెడ్డికి నెల్లూరు రెడ్డి సామాజిక వర్గంలో మంచి పేరుంది. అయితే.. ఆయనపై కేసులు నమోదు కావడంతోపాటు జైలుకు కూడా వెళ్లిన తర్వాత.. రెడ్డి సామాజిక వర్గం దాదాపు ఆయనకు దూరంగా జఅబశ్రీశ్రీరిగింది. ఈ గ్యాప్ వచ్చే ఎన్నికల నాటికి మరింత పెరిగితే.. అది రాజకీయంగా ఆయనకు టీడీపీ కంటే కూడా బలమైన ప్రభావం చూపించనుంది. ఈ నేపఅబశ్రీశ్రీథ్యంలోనే రెడ్డి సామాజిక వఅబశ్రీశ్రీర్గం సమస్యలు తెసుకునేందుకు.. వారికి తాను అండఅబశ్రీశ్రీగా నిలుస్తానని భరోసా కల్పించేందుకే పాదయాత్ర వ్యూహాన్ని గోవర్ధన్ రెడ్డి ఎంచుకున్న సమాచారం.



అయితే.. దీనిలో ఏమేరఅబశ్రీశ్రీకు ఆయఅబశ్రీశ్రీన సఅబశ్రీశ్రీక్సెస్ అవుతారో చూడాలి. కాగా.. గత ఎన్నికలఅకు ముందు సోమిరెడ్డి చంద్రమోహఅబశ్రీశ్రీన్ రెడ్డి(ప్రస్తుత ఎమ్మెల్యే) కుమారుడు చేపట్టిన పాదయాత్ర సోమిరెడ్డి విజయానికి దారితీసిందనే చర్చ ఉంది.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## అడుక్కుని అయినా తినొచ్చు కదరా..

### అందమైన పెళ్లాన్ని అడ్డు పెట్టుకుని ఇదేం పాడు పని..



**విశ్వం వాయిస్ న్యూస్ :** సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిల్ చేస్తున్న దంపతుల బాగోతాన్ని కరీంనగర్ రూరల్ పోలీసులు బట్టబయలు చేసారు.. భార్యభర్తలు ఇద్దరూ కలిసి వలపు వల వేసి అమాయకులను టార్గెట్ చేసేవారు. ఆ తర్వాత.. నగ్న వీడియోలు బయట పెడుతామంటూ బ్లాక్ మెయిల్ చేసి లక్షల రూపాయలు దండుకున్నారు.. కరీంనగర్ రూరల్ మండలం ఆరేపల్లి గల శ్రీసాయి నివాస అపార్ట్‌మెంట్‌లో ఉండే బార్యభర్తలను పోలీసులు అరెస్టు చేశారు. దంపతులు ఇద్దరూ కలిసి వలపు వల వేసి అమాయకులని లొంగతీసికొని అందినకాడికి దోచుకోవడం.. డబ్బులు ఇవ్వకుంటే బ్లాక్ మెయిల్ చెయ్యడం మొదలుపెట్టారు.. అలా వచ్చిన డబ్బులలతో అపార్ట్‌మెంట్, కారు ఈఎంఐ కట్టడం చేసేవారు. వీరి మోసాలకి కరీంనగర్‌లో దాదాపుగా వందమంది వరకు మోసపోయారు. అంటే వారు ఏ విధంగా మోసాలు చేశారో అర్థమవుతోంది.. ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలు పోస్ట్ చెయ్యడం.. తనతో శారీరక సుఖం కావాలంటే నంబర్ కాల్ చేయండని.. పోస్ట్ చెయ్యడంతో ఆమెను బడా వ్యాపారులు, యువకులు సంప్రదించేవారు.. అలా ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్ కి వెళ్ళి శారీరకంగా కలిసే సమయంలో భర్త అశ్లీల వీడియోలు, ఫోటోలు తీసేవాడు. తరువాత ఆ ఫోటో, వీడియోలు చూపించి వారి వద్ద డబ్బులు గుంజుకునేవారు. అయితే, ఇటీవల కరీంనగర్‌లోని ఓ వ్యక్తి వారి మాయలో పడి ఉన్నదంతా పోగొట్టుకున్నాడు.. భర్తతో మందు తాగడం.. ఆమెతో శారీరకంగా కలవడం.. ఇలా దాదాపు 15 లక్షల వరకు వారికి ఇచ్చాడు.. అతను ఇచ్చినదాదాపు 14 లక్షల డబ్బులతో అపార్ట్మెంట్, కారు ఈఎంఐలు కట్టేవారు. అయితే గత కొద్ది రోజులుగా అతడు వారి దగ్గరకు రావడం లేదు.. తన దగ్గర డబ్బులు లేకపోవడం.. అతను రాకపోవడంతో.. దంపతులు అతనికి ఫోన్ చేసి.. ఆరా తీయడం మొదలుపెట్టారు.. తమ దగ్గరకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించగా.. తనదగ్గర డబ్బులు లేవని తనను మర్చిపోవాలని ప్రాథేయపడ్డాడు.. అయినా.. అంతటితో ఆగకుండా.. ఫొటోలు, వీడియోలు ఉన్నాయంటూ.. అతనికి వాట్సప్ కాల్ చేస బెరిచించడం మొదలుపెట్టారు. డబ్బులు ఇవ్వాలని లేదంటే ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తామని, చంపుతామని బెదిరించగా లక్ష రూపాయలు ఇచ్చాడు. ఇంకా నాలుగు లక్షలు కావాలని బెదిరించగా.. భయంతో.. తన స్నేహితులకి ఈ విషయాన్ని చెప్పాడు.. దీంతో వారిచ్చిన సలహా మేరకు.. పోలీసులను సంప్రదించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. వారిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లని స్వాధీనం చేసుకొని జైలుకి పంపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఇనుప కడ్డీలే యమపాశమయ్యాయి

### ఆర్టీసీ బస్సు, ట్రాలీ ఆటో ఢీ.. విద్యార్థిని మృతి ఏడుగురికి గాయాలు



**సంగారెడ్డి అర్బన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ట్రాలీ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం ఒక చదువుల తల్లిని పొట్టన పెట్టుకుంది. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు ఆటో డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. సీఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు 72 మంది ప్రయాణికులతో సంగారెడ్డి నుంచి నారాయణఖేడ్ వెళ్తోంది. పట్టణ శివారుకు చేరగానే.. ఫ్లెక్సీలు, ఇనుపకడ్డీలతో ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో ఒక్కసారిగా బస్సును ఢీ కొట్టింది. దాంతో ఆటోలోని ఇనుప కడ్డీలు ఎగిరి బస్సు అద్దాల్లోంచి లోపలికి చొచ్చుకెళ్లాయి. అవి బలంగా తాకడంతో డ్రైవర్ వెనకసీట్లో కూర్చున్న నారాయణఖేడ్ మండలం ర్యాకల్‌కు చెందిన తిమ్మాపురం పూజ(18) తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో ఆసుపత్రికి తరలిస్తుండగానే ఆమె మృతి చెందింది. బస్సు డ్రైవర్ సుభాష్‌తో పాటు ఏడుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులకు స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతురాలు పూజ బాసర ఐఐఐటీలో మొదటి సంవత్సరం చదువుతోంది. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోశ్ పంకజ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందడం పట్ల వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, వైద్యాధికారితో మాట్లాడారు.

## మరో వ్యక్తి ప్రాణం తీసిన చైనా మాంజా..

### ఇకనైనా మారండి బ్రదర్..





చైనా మాంజా దారాలు కోసుకుపోతూ.. జనాల ప్రాణాలమీదకు వస్తున్నాయి. కొన్నిరోజులుగా వాహనదారుల పీకల మీదకు వస్తున్నాయి చైనా మాంజా దారాలు. తాజాగా.. ఓ బైకర్ ను బలి తీసుకుంది.. సంగారెడ్డి ఫసల్వాదిలో చైనా మాంజా చుట్టుకుని.. ఓ వ్యక్తి మరణించాడు.. బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి చైనా మాంజా చుట్టుకుని గొంతు కోసుకుపోయింది.. చైనా మాంజా దారాలు కోసుకుపోతూ.. జనాల ప్రాణాలమీదకు వస్తున్నాయి. కొన్నిరోజులుగా వాహనదారుల పీకల మీదకు వస్తున్నాయి చైనా మాంజా దారాలు.. చైనా మాంజాను వాడొద్దు అని పోలీసులు పదేపదే చెబుతున్న.. వివిధ షాపుల పై దాడులు చేస్తూ.. కేసులు పెడుతున్నా.. కూడా కొందరిలో మార్పు మాత్రం రావడం లేదు.. ఈ మంజాను వాడడం వల్ల ఎంతో మంది గాయాలపాలు అవ్వడమే కాకుండా.. మరి కొంతమంది మృత్యువాత పడుతున్నారు. మొత్తంగా సంక్రాంతి పండుగ వేళ ఈ మాంజా దారం వల్ల కొన్ని కుటుంబాల్లో తీరని శోకం మిగులుతుంది. తాజాగా సంగారెడ్డి జిల్లా పరిధిలో ఓ ఘటన అందరిని కలిచి వేసింది. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో చైనా మంజా మెడకు కోసుకుపోయి ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. మృతుడు బీహార్ కు చెందిన అద్వైక్ గా గుర్తించారు పోలీసులు.. బైక్ పై సంగారెడ్డి సైడ్ వస్తుండగా తెగిన మాంజా దారం అతని గొంతు వద్ద కోసుకుపోయింది.. బైక్ స్పీడ్ గా ఉన్న నేపథ్యంలో గాయం పెద్దగా అయ్యి.. తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందాడు.. కాగా అద్వైక్ పసల్వాది లో ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు.. అతనిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారొ ఇలా మాంజా దారం వల్ల ప్రమాదాలు జరుగుతూ మృతి చెందిన కూడా కొంతమంది ఇంకా వాటిని వాడుతూనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ఇకనైనా మారండి..

పతంగుల పండగ నేపథ్యంలో చాలా చోట్ల పంతంగులు ఎగురవేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే వారంరోజులుగా చూస్తున్న ఘటనలు మనసులను కలచివేస్తున్నాయి. చాలా మంది చైనా మాంజాలతో అల్లాడిపోతున్నారు. చైనా మాంజా దారాలు కోసుకుపోతూ.. జనాల ప్రాణాలమీదకు వస్తున్నాయి.. మొన్న ఓ బైకర్ చేయి తీసేసినంత పనైంది. నిన్న ఉప్పల్‌లో ఓ మెడకు చుట్టుకోవడంతో ఆయన గొంతు కట్ అయింది. అల్మాస్‌గూడలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధురాలి కాలికి చుట్టుకోవడంతో తీవ్ర గాయమైంది. 70శాతం కాలు తెగిపోయింది. ఇటీవల గచ్చిబౌలిలో చైనా మాంజాతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హాస్పిటల్ పాలయ్యాడు. ఇలా వరుస ఘటనలు సామాన్యులను.. ముఖ్యంగా వాహన దారులను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇకనైనా చైనా మాంజా లు ఉపయోగించకుండా మారాలంటూ సూచిస్తున్నారు

## పోలీస్ స్టేషన్‌లోనే భార్యపై భర్త కాల్పులు

**లఖ్‌నవూ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రియుడితో వెళ్లిపోయిందన్న కోపంతో రగిలిపోయిన ఓ భర్త ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే భార్యపై కాల్పులు జరిపాడు. రహస్యంగా తెచ్చుకున్న నాటు తుపాకీ తీసి పోలీసుల సమక్షంలోనే భార్యను కాల్చి చంపాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. రామాపుర్ గ్రామానికి చెందిన అనూప్, సోనీ (30)లకు 17 ఏళ్ల క్రితం వివాహమైంది. షాజహాన్‌పుర్‌కు చెందిన సుర్జీత్ అనే వ్యక్తితో సోనీకి పరిచయం ఏర్పడింది. ప్రియుడితో కలిసి ఆమె ఈ నెల 7న ఇంటినుంచి వెళ్లిపోయింది. అనూప్ ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలో దిగి సోనీని ఆదివారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరుసటిరోజు ఆమెను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతుండగా... పలువురు బంధువులతో కలిసి అనూప్ అక్కడకు వచ్చారు. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తుపాకీతో అనూప్ కాల్పులు జరిపాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించగా... చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. అనూప్‌ను పోలీసులు అరెస్టు చేసి, తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించి ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండయ్యారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం..

### పండగపూట రెండు కుటుంబాల్లో విషాదం

తుళ్లూరు: గుంటూరు జిల్లా తుళ్లూరులో పండుగ రోజున రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. తుళ్లూరుకు చెందిన బుద్ధ మార్క్, బురడ సాంబయ్యలు నూతన బైపాస్ మీదుగా విజయవాడ వెళ్తుండగా.. అటువైపు నుంచి వస్తున్న లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. రాంగ్ రూట్‌లో వచ్చి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.




## పొరపాటున కూడా ఈ వస్తువులను పూజ గదిలో ఉంచొద్దు..

### లేదంటే లక్ష్మీదేవి వెళ్లిపోతుంది!



వాస్తుశాస్త్రం పూజా మందిరంలో ఉంచకూడని వస్తువుల గురించి స్పష్టంగా వివరించింది. పూజా మందిరంలో కొన్ని వస్తువులను ఉంచడం వల్ల ప్రయోజనాలు లేకపోగా.. వ్యతిరేక ప్రభావం ఉంటుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. అలాంటి వస్తువులు పూజా మందిరంలో ఉంటే లక్ష్మీదేవి కూడా ఇంట్లో నుంచి బయటికి పోతుందని హెచ్చరిస్తోంది. కాబట్టి ఇంట్లోని పూజా మందిరంలో ఉంచని ఆ వస్తువుల గురించి తెలుసుకుందాం. హిందూ మతంలో వాస్తు శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉంది. వాస్తు శాస్త్రం ఇంటి నిర్మాణం, వస్తువుల అమరికను గురించి చాలా వివరంగా తెలియజేసింది. అంతేగాక, ఇంట్లోని పూజా మందిరంకు సంబంధించిన విషయాలను స్పష్టం చేసింది. వాస్తు నియమాలను విస్మరించడం వల్ల జీవితంలో అనేక సమస్యలు వస్తాయని నమ్ముతారు. పూజా మందిరంలో కొన్ని వస్తువులను ఉంచడం వల్ల ప్రయోజనాలు లేకపోగా.. వ్యతిరేక ప్రభావం ఉంటుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. అలాంటి వస్తువులు పూజా మందిరంలో ఉంటే లక్ష్మీదేవి కూడా ఇంట్లో నుంచి బయటికి పోతుందని హెచ్చరిస్తోంది. కాబట్టి ఇంట్లోని పూజా మందిరంలో ఉంచని ఆ వస్తువుల గురించి తెలుసుకుందాం.

విరిగిన విగ్రహాలను ఉంచుకోవద్దు

విరిగిన దేవతల విగ్రహాలను పూజా మందిరంలో ఎప్పుడూ ఉంచవద్దు. వాస్తు శాస్త్రం ప్రకారం, ఇంటి పూజా గదిలో విరిగిన విగ్రహాలను పూజించడం వల్ల ప్రతికూలత పెరుగుతుంది, జీవితంలో అనేక సమస్యలకు దారితీస్తుంది. ఇంకా, పూజ ఎటువంటి ఫలితాలను ఇవ్వదు. విరిగిన విగ్రహాలను పవిత్ర నదిలో నిమజ్జనం చేయాలని సూచిస్తుంది.

పూర్వీకుల చిత్రాలను ఉంచవద్దు

పూజా మందిరంలో పూర్వీకుల చిత్రాలను ఉంచకూడదని వాస్తు శాస్త్రం సలహా ఇస్తుంది. పూర్వీకులు, దేవతల స్థానాన్ని గ్రంథలు వేరుగా నిర్వచించాయి. దేవాలయాలలో పూర్వీకుల చిత్రాలను ఉంచడం వల్ల అశాంతి ఏర్పడుతుందని నమ్ముతారు. వాస్తు ప్రకారం, ఇంట్లో పూర్వీకుల చిత్రాలను ఉంచడానికి దక్షిణ దిశ అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది.

చిరిగిన మత పుస్తకాలను ఉంచుకోవద్దు.

చిరిగిన మతపరమైన పుస్తకాలను పూజా గదిలో ఉంచవద్దు. చిరిగిన మతపరమైన పుస్తకాలను పూజా మందిరంలో ఉంచడం వల్ల వ్యక్తి జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నమ్ముతారు.

పదునైన వస్తువులను ఉంచవద్దు

వాస్తు శాస్త్రం ప్రకారం.. కత్తెర, కత్తులు వంటి పదునైన వస్తువులను కూడా పూజా మందరింలో ఉంచకూడదు. పదునైన వస్తువులు ప్రతికూలతను సూచిస్తాయని చెబుతారు, కాబట్టి వాస్తు శాస్త్రంలో వివరించిన నియమాలను పాటించాలని సూచించబడింది.

ఎండిన పువ్వులను ఉంచవద్దు

పూజ సమయంలో ప్రతిరోజూ దేవతకు పూలు అర్పిస్తారు. మరుసటి రోజు ఉదయం, దేవత అలంకరణ సమయంలో ఈ పూలను తొలగిస్తారు, ఎందుకంటే ఎండిన పూలను పూజా మందిరంలో ఉంచరు. ఎండిన పూలను పూజా మందిరంలో ఉంచడం వల్ల ఇంట్లోకి ప్రతికూల శక్తి ఆకర్షిస్తుందని నమ్ముతారు. అలాంటి సందర్భంలో, ఎండిన పూలను పవిత్ర నదిలో ముంచాలి లేదా చెట్టు కింద పాతిపెట్టాలి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం, 15 జనవరి 2026

4

www.viswamvoice.com


# శోభాయమానంగా తిరువాభరణోత్సవం...

- స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నగర పురవీధులు - అడుగడుగునా భక్తుల నీరాజనం
- అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు - అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు దర్శనమిచ్చిన మకరజ్యోతి
- తిరువాభరణోత్సవంలో పాల్గొన్న జక్కంపూడి కుటుంబ సభ్యులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఎంతో శోభాయమానంగా అయ్యప్ప స్వామి వారి తిరువాభరణోత్సవములు ఆద్యంతం ఎంతో రమణీయంగా కొనసాగాయి. ఎన్నో కళలకు సంస్కృతి సంప్రదాయాలకు నేలవైన రాజమహేంద్రవరంలో అయ్యప్ప స్వామి వారి తిరువాభరణోత్సవాల కార్యక్రమం శ్రీ ధర్మశాస్త్ర ఆధ్యాత్మిక కేంద్రం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. బుధవారం నాడు రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లో దివంగత నేత జక్కంపూడి రామ్మోహన రావు నివాసం నందు అయ్యప్ప స్వామి మరియు అమ్మవారి తీరువా ఆభరణాలను గురుస్వాముల పర్యవేక్షణలో కొత్తపల్లి భుజంగా రాయులు శ్రీమతి సింధు సహస్ర దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీరువా ఆభరణాలను బైపాస్ రోడ్ లోని ఆలయ ధర్మకర్త మండలిలో సభ్యుడైన బళ్ళ సత్యనారాయణ వారి స్వగృహానికి తీసుకెళ్లి, కేరళ పంచారి మేళం,కోలాటములు, డోలు సన్నాయి,మేళ తాళములు ఆశేష భక్తజనుల నడుమ ఊరేగింపుగా బయలు దేరి,నందంగనిరాజు జంక్షన్, కంబాల చెరువు,దేవిచౌక్ మెయిన్ రోడ్డు,డీలక్స్ సెంటర్, విశ్వేశ్వర స్వామి ఆలయం మీదుగా అయ్యప్ప స్వామి వారి ఆలయమునకు చేరుకుని స్వామి వారి ఆభరణాలను పూజారులకు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు నంబుద్రి సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు గావించి స్వామివారికి తిరువాభరణాలను అలంకరణ చేశారు. తిరువాభరణా



ఘట్టం పూర్తయ్యాక మకరజ్యోతి రూపంలో అయ్యప్ప స్వామి భక్తులకు దర్శన మిచ్చారు.ఆలయ ప్రాంగణమంతా స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రి శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు గారు శ్రీధర్మశాస్త్ర ఆధ్యాత్మిక కేంద్రం అనే ట్రస్టును ఏర్పాటు చేసి పవిత్ర గోదావరి నదీ తీరాన రాజమహేంద్రవరంలో శబరిమలలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించి అయ్యప్ప స్వామివారి విగ్రహాని పంచలోహంతో తయారుచేయించి శబరిమల ఆలయంలో ఏటువంటి పూజలు నిర్వహిస్తారో అదే మాదిరిగా ప్రతిరోజు ఈ ఆలయంలోస్వామి వారికి పూజా కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది శబరిమాల అయ్యప్ప స్వామి ఆలయంలో ఏ విధంగా అయితే స్వామి వారి తీరువభరణోత్సవం మరియు మకర జ్యోతి దర్శనం జరుగుతుందో అదే మాదిరిగా ఈ ఆలయం నందు కూడా జ్యోతి దర్శనం,ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి వారికి ప్రీతికరమైన తిరువాభరణోత్సవం ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. మన రాష్ట్రానికి సంబంధించిన భక్తులే గాక ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది భక్తులు వివిధ కారణాల వలన పవిత్ర పుణ్యక్షేత్రమైన శబరిమలకు వెళ్లలేని భక్తులు ఇక్కడకు వచ్చి స్వామివారి దీక్ష విరమణ చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ పెరుగుతుందని ప్రతి సంవత్సరం విజయదశమి రోజు నుండి జ్యోతి దర్శనం వరకు ప్రతిరోజు సుమారు 1500 మంది నుండి 2000 మంది అయ్యప్ప స్వాములకు మరియు భక్తులకు అన్నదానం కార్యక్రమం చేస్తూ ఈ ఏడాది 1,45,000 మందికి అన్నదానం కార్యక్రమం చేశామని,రానున్న రోజుల్లో ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. తిరువాభర ణోత్సవంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తీసుకువచ్చి సాయంత్రం 6:15 నిమిషాలకు స్వామివారికి సమర్పించడం జరిగిందని తెలియజేసారు. సాయంత్రం 6:45 నిమిషాలకు ఆలయంలో మకర జ్యోతి దర్శనంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తరించడం జరిగిందన్నారు. శ్రీ అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు కరుణాకటాక్షాలు అందరిమీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని ఎంతో ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవాలకు కారకులైన ఆలయ ట్రస్ట్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో
# సంక్రాంతి సంబరాలు

- ముఖ్య అతిథిగా కుటుంబ సమేతంగా ఎస్పీ డి.నరసింహ కిషోర్
- పోలీస్ కుటుంబాలలో నిండిన నూతనోత్సాహం
- సంక్రాంతి సంబరాల్లో పోలీస్ కుటుంబాలకు సంప్రదాయ క్రీడలు మరియు ముగ్గుల పోటీలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో గల పోలీస్ పరేడ్ మైదానంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్, వారి సతీమణి, కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై భోగి మంటలు వెలిగించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. నిత్యం పని ఒత్తిడిలో కనిపించే పోలీస్ మైదానం, సంక్రాంతి సందడితో ఒక్కసారిగా పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ అందరూ కలిసి ఆనందాన్ని పంచుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో కలిగే ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని నింపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలియజేశారు. ఈ సంక్రాంతి వేడుకల్లో భాగంగా మహిళా పోలీసులు మరియు పోలీసు కుటుంబ సభ్యులు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం చివరలో వివిధ పోటీల్లో పాల్గొన్న సిబ్బందికి మరియు వారి పిల్లలకు ఎస్పీ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీ (ఎస్ బి)బి. రామకృష్ణ , జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో
# 'ప్రైవేటీకరణ' జీవోలు ప్రతులు

## రూరల్ వైసిపి ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ.. వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, హిందూపూర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వినోద్‌లు వినూత్న తరహాలో నిరసన తెలిపారు. తెలుగువారి తొలి పండుగ అయిన సంక్రాంతికి ముందుగా వచ్చే భోగి పర్వదినం పురస్కరించుకొని స్థానిక బాలాజీ పేట సెంటర్లో బుధవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, పార్లమెంటరీ నియోజకవర్గ రాష్ట్ర కార్యదర్శి గొందేసి శ్రీనివాసులరెడ్డి నేతృత్వం లో జరిగిన ఈ వేడుకలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు మండిపడ్డారు.ఈ సందర్భంగా ప్రైవేటీకరణకు సంబంధించిన జీవో ప్రతులను భోగి మంటలలో వేసి దహనం చేశారు. ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయ ఇలా అన్ని రంగాలలోనూ కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,హౌసింగ్ ప్రాజెక్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, నాయకులు నక్క రాజబాబు,ఆచంట కళ్యాణ్, అంగాడి సత్యప్రియ,మద్దాల అను, బొంత శ్రీహరి, నక్క శ్రీనగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఏపీ గర్ల్స్ టీమ్

## కోచ్ 'గౌతమ్ కృషిని అభినందించిన జిల్లా ఎస్పీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పంజాబ్ రాష్ట్రం ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ వేదికగా జరిగిన 29వ జూనియర్ జాతీయ స్థాయి సెపక్ తక్రా (బాయ్స్అండ్ గర్ల్స్) ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ గర్ల్స్ టీమ్ అద్భుత ప్రదర్శన కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయం వెనుక డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ యాండ్ర గౌతమ్ శిక్షణ, కృషి దాగి ఉంది. జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టును విజయపథంలో నడిపిన కోచ్ గౌతమ్‌ను జిల్లా పోలీస్ ఎస్పీ రాహుల్ మీనా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. చాలా ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్ జట్టు జాతీయ స్థాయిలో పతకం సాధించడం విశేషం. ఇప్పటికే అనేకసార్లు జాతీయ స్థాయి కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉన్న గౌతమ్, క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించి ఈ ఘనతను సాధించిపెట్టారు.

### పోలీస్ క్రీడల్లో 'హ్యాట్రిక్ల హీరో:

విధి నిర్వహణలో నిరంతరం బిజీగా ఉంటూనే, గౌతమ్ క్రీడారంగంలో వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఆల్ ఇండియా పోలీస్ సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్‌లో ఆయన వరుసగా మూడు సార్లు పతకాలు సాధించి హ్యాట్రిక్ నమోదు చేశారు. 2023 పంజాబ్‌లో కాంస్య పతకం, 2024 మహారాష్ట్రలో కాంస్య పతకం, 2025 హర్యానాలో కాంస్య పతకం సాదించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. "శాంతిభద్రతల పరిరక్షణలో ఉంటూ క్రీడల పట్ల మక్కువ చూపడం, జాతీయ స్థాయిలో కోచ్‌గా రాణించడం గర్వకారణం అంటూ గౌతమ్ సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి ఎంతో స్ఫూర్తినిస్తుంది" అని కొనియాడారు. భవిష్యత్తులో గౌతమ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. (అడ్మిన్) కోటేశ్వరరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొని గౌతమ్‌కు తమ అభినందనలు తెలిపారు.

## సంక్రాంతి పండుగను
# ఐక్యత, ఆనందాలతో జరుపుకోవాలి

- మాజీ ఎంపీ భరత్ రామ్ గృహంలో ఘనంగా భోగి వేడుకలు
- మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ జీవో ప్రజలను భోగిమంటల్లో దగ్ధం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మాజీ ఎంపీ భరత్ రామ్ నివాసం వద్ద కుటుంబ సభ్యుల సమక్షంలో తెల్లవారుజామునే భోగి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి భోగిమంటలను వెలిగించి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఓఎన్‌జీసీ కార్యాలయం సమీపంలోని లఫ్లోరా అపార్ట్మెంట్ వద్ద జరిగిన ఈ భోగి సంబరాల్లో సంప్రదాయ దుస్తులలో పండుగ ప్రత్యేక శోభను సంతరించుకుంది. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎంపీ భరత్ కి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ప్రైవేటీకరణ పత్రాలను భోగి మంటలలో వేసి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిరసనగా వేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను ఐక్యత, ఆనందాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైల్వే ట్రాక్‌పై మహిళకు ప్రసవం..

## మానవత్వం చాటిన తోటి ప్రయాణికులు.. తల్లి, బిడ్డ సేఫ్

పార్వతీపురం మన్యం జిల్లాలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. రైలు పట్టాలపై ఓ మహిళ ప్రసవించింది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తుండగా పురిటినొప్పులు రావడంతో రైలు దిగి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. కానీ పట్టాలు దాటే క్రమంలోనే ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. తోటి ప్రయాణికుల మానవత్వంతో కూడిన సాయంతో తల్లిబిడ్డలు క్షేమంగా ఆసుపత్రికి చేరారు. పార్వతీపురం మన్యం జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. పార్వతీపురం పట్టణ పరిధిలో రైలు పట్టాలు దాటుతున్న సమయంలో ఓ మహిళ ట్రాక్‌పైనే ప్రసవించాల్సి రావడం స్థానికులను ఆందోళనకు గురి చేసింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రియాపాత్రో అనే మహిళ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణిస్తోంది. ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా ఆమెకు తీవ్రమైన పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. రైలు పార్వతీపురం రైల్వే స్టేషన్ సమీపానికి చేరుకున్న సమయంలో పురిటినొప్పులు మరింత ఎక్కువయ్యాయి. వెంటనే మహిళను ట్రైన్ నుంచి దింపి ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబసభ్యులు ప్రయత్నించారు. అలా హాస్పిటల్ కి వెళ్లేందుకు రైలు పట్టాలు దాటుతున్న సమయంలోనే ప్రసవ వేదనలు తీవ్రమై, మహిళ అక్కడికక్కడే ట్రాక్‌పైనే మగ శిశువుకు జన్మనిచ్చింది. సరైన వైద్య సదుపాయాలు లేకపోయినా తోటి ప్రయాణికులు మానవత్వంతో స్పందించి తాత్కాలికంగా సపర్యలు చేస్తూ మహిళకు సహాయం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న స్థానికులు, కుటుంబసభ్యులు వెంటనే తల్లి, బిడ్డను పార్వతీపురం కేంద్రాసుపత్రికి తరలించారు.



ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులకు తక్షణ వైద్య సహాయం అందేలా రైల్వే శాఖ, రైల్వే యంత్రాంగం మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. మానవత్వంతో స్పందించిన తోటి ప్రయాణికుల సహకారం వల్లే ప్రాణాపాయం తప్పిందని కుటుంబసభ్యులు తెలిపారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



### రామచంద్రపురం కేంద్రంగా

# పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం..

**రూ. 4 కోట్లతో ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి - అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో రాష్ట్రం పరుగులు**

**రైతుల కళ్ళల్లో ఆనందం కూటమి ప్రభుత్వ ధ్యేయం - మంత్రి సుభాష్**

**సామాజిక ఐక్యత, సమానత్వం కోసం మంత్రి సుభాష్ కృషి : రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**







**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం కేంద్రంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని, ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర ఆలయాన్ని రూ. 4 కోట్లతో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటా ఇస్తామని రాష్ట్ర పర్యాటకశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కోనసీమ సంక్రాంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రేట్ విజినరీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం డబుల్ ఇంజన్ తో అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెడుతుందన్నారు. ప్రజల్లో ఆనందం, సంతోషం పెంపొందించేందుకు ప్రభుత్వం సంక్రాంతి సంబరాలు, గండికోట సంబరాలు, అమరావతి ఆవకాయ, పడవ పందాలు, జగ్గన తోట ప్రభల తీర్థం రాష్ట్ర పండుగగా ఆమోదించి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకం సూపర్ డూపర్ హిట్ అయిందని అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్రాంతి సంబరాలు మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ అధినేత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనందకరమన్నారు. ప్రజల్లో సామాజిక ఐక్యత , సమానత్వం కోసం మంత్రి సుభాష్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. పర్యటగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రైతు కళ్ళల్లో ఆనందం, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకునేందుకు నిత్యం పనిచేస్తానని హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని తమ తమ కుటుంబంగా భావించి, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో కోనసీమ సంక్రాంతి ఉత్సవాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ చేపడుతున్న కృషిని ప్రస్తుతించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, జీ తెలుగు సరిగమప విన్నర్, సినీ నేపథ్య గాయకుడు కొండెపూడి యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యూజికల్ లైవ్ కాన్సెర్ట్ వీక్షకులను ఉర్రూతలూగించింది.

### కోనసీమ జిల్లా ప్రజలకు

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు సనాతన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహిం చుకోవాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటన ద్వారా కోనసీమ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, పసిడి పంటలు సిరి సంపదలు ప్రసాదించే సంక్రాంతి పండుగ. మూగ జీవాలను ఆరాధించే కనుమ, ముక్కనుమ పండుగలు వరుసగా వచ్చే పండుగలనీ. అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారో గ్యాలు సొంతమవ్వాలని, మనసారా ఆకాంక్షిస్తూ కనువిందుగా జరుపుకో వాలన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని, పల్లెలలో రైతుల పండుగ, పాడి పంటల పండుగగా సంక్రాంతి నిలుస్తుంద న్నారు. దూర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వెళ్లిన వారు సంక్రాంతి సందర్భంగా తమ తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి, తమ కుటుంబ సంప్రదాయ సాంస్కతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ సంక్రాంతి అని, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు, పిండి వంటలు, బంధు మి త్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు. వ్యవ సాయ ప్రధానమైన జిల్లాలో పంటలు చేతికి వచ్చే కాలం మరియు, సంపదను, ఆనం దాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుక సంక్రాం తి అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాలం కావడంతో పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ రంగ వల్లుల శోభతో దివ్యత్వం, కళా నైపుణ్యం గోచరిస్తాయన్నారు., దానం, పితృతర్ప ణం, దేవతలను పూజించ డం వంటివి సంక్రాంతి పండుగలో భాగంగా ఉంటాయన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.సూర్యుడు ధను రాశి నుంచి మకర రాశి సంక్రమణం గావించ డంతో దీనిని మకర సం క్రాంతి అంటారన్నారు. సంప్రదా యాలను ఆచ రించడం, కుటుంబ సభ్యు లు, బంధు మిత్రులతో కలసి ఆనందంగా గడపడం సంక్రాంతి పండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# భోగి భోగ భాగ్యాలను అందించాలి

### రైతు సంస్కృతికి ప్రతీక మకర సంక్రాంతి పండుగ

### రావులపాలెం కొత్తపేటలలో సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఇంటికి చేరే సమయంలో చేసుకునే పండుగ మకర సంక్రాంతి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట,రావులపాలెం లలో ఆయన బుధవారం భోగి పండుగ సందర్భంగా భోగి మంటలను వెలిగించి పండుగ సంబరాలను ప్రారంభించారు. కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు పెద్దలు అందరూ కలిసి సంక్రాంతి పండుగ వేడుకగా జరుపుకోవాలని అన్నారు. జూదాలకు దూరంగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్య కళ్యాణం పచ్చ తోరణం వాడపల్లి దివ్య క్షేత్రం

**గోదా రంగనాథుల కల్యాణంతో మరింత శోభాయమానం : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ఖ్యాతిగాంచిన వాడపల్లి వెంకన్న ఆలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథుల కల్యాణాన్ని వేదపండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదు ఆచార్యులు బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు)ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావులు మాట్లాడుతూ ధనుర్మాస సందర్భంగా గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తుందని అంతేకాకుండా స్వామి వారి కళ్యాణం జరిపిస్తే పెళ్ళికాని యువతి, యువకులకు తొందరలోనే వివాహం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు అలాగే భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు స్వామి వారి కల్యాణం అనంతరం స్వామివారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కొత్తపేట సంక్రాంతి ప్రభల తీర్థం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణికులకు అందరికీ కొత్తపేట పోలీసు వారి విన్నపం. కొత్తపేట సంక్రాంతి ప్రభల తీర్థం సందర్భంగా అమలాపురం మరియు రావులపాలెం వెళ్లే బస్సులు మరియు వాహనాలు ది వి 15.01.2026 తేదీన దారి మళ్లించడం అయినది గమనించగలరు .రావులపాలెం వైపు నుండి అమలాపురం వెళ్లే వాహనాలన్నీ బోడిపాలెం వంతెన నుండి వాడపాలెం, అయినవిల్లి, ముక్తేశ్వరం మీదుగా అమలాపురం వెళ్ళాలి అదే విధంగా అమలాపురం నుండి రావులపాలెం వెళ్లే వాహనాలు పలివెల వంతెన నుండి పలివెల గ్రామం ,గంటి మీదుగా ఈతకోట వెళ్ళవలెను ప్రయాణికులందరూ కూడా ఇబ్బందులకు గురికాకుండా ఈ సూచనలు పాటించాలి. ఇది ది.వి 15.01.2026 ఉదయం 9 గంటల నుండి ది.వి. 16-01-2026 ఉదయం 7 గంటల వరకు ఉంటుంది కావున గమనించగలరని సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ కొత్తపేట సబ్ డివిజన్ వారు తెలియజేశారు.

### వాడపల్లి వెంకన్న ఆలయంలో

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**భారీ భోగి మంట వెలిగించిన ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డీసీ నల్లం సూర్యచక్రధర్ రావు**






**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంబరాలు అంబరాన్నంటాయి. భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయ కమిటీ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు), ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు కలిసి సంప్రదాయబద్ధంగా భారీ భోగి మంటను వెలిగించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. సంక్రాంతి శోభను ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు చేపట్టగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను భక్తులు ఆనందంగా జరుపుకునేలా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డీసీ నల్లం సూర్యచక్రధర్ రావు మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు,

# ఆల్ ఇండియా బాస్కెట్ బాల్ సందడి..

### ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో క్రీడా ఉత్సాహం నెలకొంది. రామచంద్రపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ వేదికగా నిర్వహిస్తున్న 15వ ఆల్ ఇండియా, 21వ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి బుధవారం ఘనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జట్లతో ఈ టోర్నమెంట్ కళకళలాడుతోంది. క్రీడను ప్రారంభించిన అనంతరం ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు రామచంద్రపురంలో నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ముఖ్య నేతలు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వీరు క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారిని ఉత్సాహపరిచారు. రామచంద్రపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పోటీల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పోటీలు రానున్న రోజుల్లో రసవత్తరంగా సాగనున్నాయని, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై మండిపడ్డ వైసీపీ

### బోగి మంటల్లో జీవోల దహనం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, అమలాపురం నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని, భట్నవిల్లిలోని మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాస ప్రాంగణంలో పార్టీ శ్రేణులు ఈ నిరసనలో పాల్గొన్నాయి.వైద్య విద్యను సామాన్యులకు దూరం చేస్తూ, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల ప్రయోజనాలను దెబ్బతీసే ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, ముమ్మిడివరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పొన్నాడా సతీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు ఎం.ఎల్.సిలు బొమ్మి ఇజ్రాయెల్, కుడుపూడి సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్న నాయుడు, ఎస్ ఈ సి మెంబర్ కుడుపూడి బాబు, జిల్లా బి.సి సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, జెడ్పిటిసి పందిరి శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, ఎంపిపి ఇళ్ల శేషరావు పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షులు సంసాని నాని, గుత్తుల చిరంజీవి, కొనుకు బాపూజీ, బొడ్డు బుజ్జి, ఇళ్ల గోపి, సరేళ్ల రామకృష్ణ, తిక్క ప్రసాద్, ఈతకోట శ్రావణ్, తిరుకోటి సతీష్, గుద్దటి నాగరాజు, ఉటల ఉదయ్, సంతోష్, భారీ సంఖ్యలో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

# అప్పన్నపల్లిలో వైభవంగా గోదాదేవి కళ్యాణం

### లక్ష బోగి పిడకలతో భోగి సంబరాలు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అప్పన్నపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. పండుగ సంబరాల్లో భాగంగా ఆలయ అధికారులు గ్రామస్థులు వినూత్నంగా వేడుకలను నిర్వహించారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సుమారు లక్ష పిడకలను భోగి మంటలలో వేసి భక్తిశ్రద్ధలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. కళ్యాణంతో పాటు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.?పవిత్రమైన ధనుర్మాస ముగింపు సందర్భంగా జరిగిన ఈ వేడుకలతో అప్పన్నపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది.

### సంక్రాంతి రోజు

# ఈ పనులు చేశారంటే..

### సంవత్సరం మొత్తం సకల శుభాలు మీ వెంటే..?



కొత్త సవంత్సరం జనవరి నెల వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ కనబడుతుంది. గాలిపటాలు, కోడి పందేలు, పిండి వంటలు ఇలా పండగ నాలుగు రోజులు పల్లెలు మొత్తం జనాలతో కలకలలాడుతాయి. అయితే పండగరోజు కొత్త బట్ట వేసుకోవడం, గుడికి వెళ్లడం అనేది మన తాతాల నాటి నుంచి వస్తున్న ఆచారం. దీనితో పాటు మకర సంక్రాంతి రోజు కొన్ని విధివిదానాలు పాటిస్తూ కొందరి దేవుళ్లను పూజించడం ద్వారా ఆ ఏడాది మొత్తం మనకు శుభమే జరుగుతుందని జోతిష్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం పదండి. సంక్రాంతి అంటేనే పిండి వంటలు.. అందుకే పండగ రోజు ఇంట్లోని కుటుంబ సభ్యులందరూ నల్ల నువ్వుల పిండితో అభ్యంగన స్నానం చేసి.. ఒక గ్లాసు పాలలో కొద్దిగా చక్కెర, తెల్ల నువ్వులు కలుపుకొని తాగాలని చెబుతున్నారు. సంక్రాంతి రోజు ఇలా చేయడం ద్వారా వారినపై శని దేవుడి అనుగ్రహం ఉంటుందని జోతిష్యులు చెబుతున్నారు. అంతేకాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సంక్రాంతి పండగ రోజు శివుడి, విష్ణుమూర్తిని పూజించడం శుభ్రప్రాయకంగా ఉంటుందని జోతిష్యులు చెబుతున్నారు. పండగ రోజు మీ ఇంట్లో ఉండే శివలింగం, లేదా శివుడి చిత్రపటం వద్ద నువ్వుల నూనెతో దీపాన్ని వెలిగించడం, శివలింగానికి ఆవు నెయ్యితో అభిషేకం చేయడం మంచిదంటున్నారు. ఇలా చేసిన వారిపై ఏడాది మొత్తం శివుడి అనుగ్రహం వుంటుందన్నారు. అలానే విష్ణుమూర్తిని పూజించేటప్పుడు మీ ఇంట్లో ఉన్న చిత్రపటం లేదా విగ్రహం దగ్గర పద్మ పుష్పాలను పెట్టి మొక్కండి. ఎందుకంటే శ్రీ విష్ణువుకు పద్మ పుష్పాలంటే ఎంతో ఇష్టం. అందుకే సంక్రాంతి రోజున ఈ పుష్పాలతో విష్ణుమూర్తిని పూజించడం మంచిది. అలానే పూజ తర్వాత విష్ణువు సహస్ర నామం చదవండి, లేదా ఎవరైరా చదివే వినండి ఇలా చేయడం ద్వారా ఆ శ్రీకృష్ణుడి కృపా ఏడాది మొత్తం మీపై ఉంటుంది. మీరు ఏ పని చేయాలనుకున్నా ఉత్తమ ఫలితాలు లభిస్తాయి. అలానే పండగ రోజున ఉదయం సూర్య కిరణాలు ఎక్కడైతే పడుతాయో.. అక్కడ ఆవు పాలతో పొంగలి తయారు చేసి దాన్ని ఇంట్లోని పూజ గదిలో నైవేద్యంగా ఉంచండి. కాసేపటి తర్వాత దాన్ని ఇంటిల్లపాది తినేయండి. ఇలా చేయడం ద్వారా శ్రీకృష్ణుడితో పాటు సూర్య భగవానుడి కృప కూడా మీ కుటుంబంపై ఉంటుంది. ఇకపోతే పండగ రోజు సూర్యుడు ఉత్తరాయాణ పుణ్యకాలంలోకి ప్రవేశిస్తాడు. అందుకే ఆ సూర్యుడిని ఆహ్వానించేందుకు ఆకాశంలోకి గాలి పటాలు ఎగురవేయాలి. దాంతో పాటు పండగ రోజు ఇంటి ముందు రథం ముగ్గు వేసి ఉంచాలి. ఇలా వేయడం ద్వారా ఆ సూర్యనారాయణుడి అనుగ్రహం మీ కుటుంబంపై ఉంటుంది. సంక్రాంతి రోజూ ఇవి పాటించడం ద్వారా మీరు ఏడాది మొత్తం సుఖ సంతోశాలతో ఉండవచ్చు.

# ఇదీ సత్యదేవుని సాన్నిధ్యం.. భోగి వైభవం..!

### పండుగ వేళ రత్నగిరిపై భక్తి సంస్కృతుల సంగమం - భోగి మంటల వెలుగుల్లో సత్యదేవుని దర్శనం





**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రత్నగిరిపై సంక్రాంతి సంబరాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్, అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, భోగి మహోత్సవాన్ని నిర్వహించారు. తుని తపోవనం స్వామీజీ శ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి ఈ వేడుకలను ఘనంగా ప్రారంభించారు.అబశ్రీశ్రీ భోగి పండుగ వేళ దేవస్థానం ప్రాంగణం యావత్తూ భక్తి, సంస్కృతుల సంగమంగా మారింది. శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం జరిగిన భోగి వేడుకలు తెలుగు భాషీయుల సంస్కృతీ, సంప్రదాయాల పరిమళాన్ని నలు మూలలా వెదజల్లాయి. పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా సాగిన ఈ వేడుకలు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకోగా, రత్నగిరి ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణపు కళతో కళకళ లాడింది. భక్తులు దర్శించుకునేందుకు వీలుగా రత్నగిరిపై, సత్య దేవుని సన్నిధి రామాలయం ఎదురుగా ఉన్న ఆవరణలోని సత్యదేవుని వార్షిక కల్యాణ వేదికపై సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆసీనులను చేసారు. తుని తపోవనం స్వామీజీ శ్రీ సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి నేతృత్వంలో స్వామి, అమ్మవార్లకు వేదమంత్రాల నడుమ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భోగి మంటల ప్రజ్వలనంతో వేడుకలకు శుభారంభం చేశారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఐవి. రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావులు కూడా భోగి మంటలను వెలిగించగా, ఆయన కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతుల్లో కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి పోయారు. ఈ సందర్భంగా స్వామీజీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. మన సంస్కృతిని తరతరాలకు చేరవేసే సాధనాలే పండుగలని, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో సకల శుభాలు కలగాలని ఆశీర్వచనం చేశారు. స్వామీజీ అనుగ్రహభాషణ భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఏటా భోగి పండగ నాడు అన్నవరం రైల్వే స్టేషన్ రోడ్డు, ఇండియన్ బ్యాంక్ పక్క నుంచి వరదయ్య వీధి, వెలం పేటల్లో స్వామి, అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించే సంప్రదాయం ప్రకారం గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భోగి పండ్లు వేసేందుకు ఉదయం 9 గంటలకు చిన్నారులను సంక్రాంతి వేడుకల వద్దకు తీసుకుని వచ్చి వారిని భాగస్వామ్యం చేసారు. భోగి వేడుకల వేళ రత్నగిరి ప్రాంగణం మొత్తం తెలుగు తనం, భక్తి మాధుర్యంతో పరవశించింది. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా తాటాకులతో వేసిన గుడిసె, కొబ్బరి, ఈత, తాటి చెట్లు, తామర, కలువ పూలతో కూడిన కొలను, ధాన్యపు రాశి, నుయ్యి, రచ్చబండ, కోడి పుంజులు, ఎడ్లబండి, పొట్టేలు, ఆవు దూడ, కట్టెల పొయ్యి మీద మట్టి కుండల్లో వండిన సంప్రదాయ వంటకాలు, బొమ్మల కొలువు, తెలుగు నేలపై పండే కాయగూరలు, ఆకుకూరల ప్రదర్శనలను, సంప్రదాయ వేషధారణలను, వంటి కళారూపాలను ఏర్పాటు చేశారు.అబశ్రీశ్రీ అలాగే గంగిరెద్దులతో నాట్య విన్యాసాలు చేయించే గంగిరెద్దుల వారు, జంగమ దేవరలు, బుడబుక్కల సాయిబులు, పిట్టల దొరలు, కొమ్మదాసరులు సందడి చేశారు. ధాన్యపురాశి మధ్యలో కొలువు తీరిన వినాయకుడు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాడు. ఈ సుందర చిత్రాలు, దృశ్యాలు, కళా, సాంస్కృతిక రూపాలు పల్లెటూరి జన జీవనాన్ని కళ్లముందు నిలిపాయి. పండుగ వాతావరణానికి మరింత రంగులు అద్దాయి. ఈ సంబరాల మధ్యలో భక్తులు, దేవస్థానం సిబ్బంది కుటుంబ సభ్యులు ఫోటోలు దిగుతూ, వీడియోలు తీసుకుంటూ ఆనందంగా సందడిగా గడిపారు. రంగు రంగుల రంగవల్లులతో రత్నగిరి వాకిళ్లు మారాయి. భోగి పండుగను పురస్కరించుకుని దేవస్థానంలోని ప్రధాన ఆలయం, రామాలయం, రాజగోపురం, ముగ్గురు అమ్మల మూలపుటమ్మ వనదుర్గమ్మ, కనక దుర్గమ్మ, నేరేళ్లమ్మవారి ఆలయాలు పుష్ప మాలికలు, వివిధ రంగుల విద్యుత్తు దీపాల అలంకరణలతో శోభించాయి. ప్రత్యేక విద్యుత్తు దీపాల అలంకరణతో సత్యదేవుని ఆలయం స్వర్ణ కాంతులు విరజిమ్ముతూ భక్తులకు అపూర్వ దర్శనాన్ని అందించింది. భక్తి, సంప్రదాయం, సంస్కృతి మేళవించిన ఈ భోగి వేడుకలు అన్నవరం రత్నగిరిని ఒక నిజమైన పండుగ లోకంగా మలిచాయి. రత్నగిరి భోగి వేడుకలు శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో భక్తి, సంప్రదాయం, సంస్కృతి పరిమళాలతో భక్తి పారవశ్యంతో పండుగ లోకంగా మారాయి. సంక్రాంతి సెలవులు కావడంతో రత్నగిరిపై సత్యదేవుని ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ నుండే గాక ప్రధానంగా తెలంగాణా నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి సన్నిధికి వచ్చి, పూజలు చేశారు. వీరికి ఇతర భక్తులు కూడా తోడవడంతో ఆలయంలో రద్దీ ఏర్పడింది. అధిక శాతం భక్తులు కార్లు, ఇతర వాహనాల్లో వచ్చారు. దీంతో, దేవస్థానంలోని పార్కింగ్ స్థలాలన్నీ వారి వాహనాలతో నిండిపోయాయి. హిందూ బంధువులకు ఆహ్వానం అంటూ దేవస్థానం యాజమాన్యం ప్రజల్లోకి పంపిన ఈ వేడుకల ఆహ్వాన పత్రిక వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా జన బాహుళ్యంలోకి బాగా వెళ్లి మరింత ప్రచారాన్ని కల్పించింది.

# పందెం కోళ్లు ఎన్ని రకాలో.. 'కుక్కుట శాస్త్రం' ఏమిటో తెలుసా..!

తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి సందడి మొదలైపోయింది. దేశవిదేశాల్లో ఎక్కడెక్కడో ఉన్నవారు సొంత ఊర్లకు చేరుకున్నారు. తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి సందడి మొదలైపోయింది. దేశవిదేశాల్లో ఎక్కడెక్కడో ఉన్నవారు సొంత ఊర్లకు చేరుకున్నారు. ఈ సమయంలో కోడి పందేళ సందడి మొదలైపోయింది. ఎక్కడికక్కడ బరులు దర్శనమిస్తున్నాయి. వాటిని రంగు రంగు కాగితాలతో, మెరుపులతో అలంకరించేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రధానంగా గోదారి జిల్లాల్లో ఈ సందడి మామూలు లేదనే చెప్పాలి! ఈ సందర్భంగా ఈ పందెం కోళ్లు ఎన్ని రకాలు.. వాటికి ఎన్ని నక్షత్రాలు ఉంటాయి.. వాటిని ఎలా పెంచుతారు.. ఏ రోజున ఏ దిక్కుకు తిరిగి కోడిని వదిలితే మంచి జరుగుతుంది మొదలైన విషయాలో ఉన్న కోడి పంచాంగం కుక్కట శాస్త్రం గురించి మొదలైన విషయాలు తెలుసుకుందాం..! అవును... సంక్రాంతి సంబరాలు మొదలైపోయాయి. కోడి పందెంలకు బరులు సిద్ధమైపోయాయి. ఈ సందర్భంగా పందెం కోళ్లు ఎన్ని రకాలు ఉంటాయనేది తెలుసుకుందామ్..! వాటి వాటి రంగుని బట్టి వాటిని ప్రత్యేకమైన పేరు ఉంటుంది. ఇక వీటికి సంబంధించిన "కుక్కుట శాస్త్రం" లో 27 నక్షత్రాలు ఉండగా.. అందులో ఏ నక్షత్రంలోని కోడి మరే నక్షత్రంలో కోడిపై గెలుస్తుంది.. ఓడిపోతుంది.. ఏ రోజున కోడిని ఏ దిశలో ఉండి పందెం బరిలోకి వదలాలి మొదలైన లెక్కలన్నీ ఆ శాస్త్రంలో పొందు పరచబడ్డాయి. పందెం కోళ్లు దాదాపు 10 నుంచి 15 రకాలు ఉంటాయి! ఇందులో దాని రంగుని బట్టి రకరకాల జాతులుగా విభజించారు. ఆ జాతులు.. వాటి ప్రత్యేకత ఇప్పుడు చూద్దామ్..!

కాకి - ఈ కోడిపుంజుకి నల్లని ఈకలుంటాయి.

సేతువ - ఈ కోడిపుంజుకి మొత్తం ఈకలు తెల్లగా ఉంటాయి.

కాకి డేగ పర్ల - ఈ పుంజుకు మెడ, వీపుపై గోదుమ రంగు, మిగిలిన భాగం నల్ల రంగు ఈకలు ఉంటాయి.

తెల్ల సవల - మెడ, వీపుపై తెల్లని ఈకలుంటాయి.. మిగిలిన భాగం నల్ల ఈకలు ఉంటాయి.

నల్ల సవల - మెడ, వీపుపై గోదుమ రంగు ఈకలుంటాయి.. మిగిలిన భాగం నల్ల ఈకలు ఉంటాయి.

కొక్కిరాయి - ఈ రకం పుంజు శరీరం నల్లగా ఉన్నా 2,3 రకాల ఈకలుంటాయి

రసంగి డేగ - ఈకలు మొత్తం ఎర్రగా ఉంటాయి

కోడి డేగ - దీని ఒళ్లంతా ఎర్ర ఈకలు ఉండి, తోక ఈకలు మాత్రం నల్లగా ఉంటాయి.

కాకి నెమలి - ఈ పుంజుకు రెక్కలపైన లేదా వీపుపైన తెలుపు, పసుపు రంగు ఈకలుంటాయి

కౌజు - మూడు రంగుల ఈకలు, నలుపు, ఎరుపు, పసుపు రంగులో ఈకలుంటాయి

మైల - ఈకలు ఎరుపు, బూడిద రంగులో ఉంటాయి

పర్ల - ఒక్కో ఈక నలుపు, ఎరుపు రంగులో కలిసి ఉంటాయి

పట్టెడ - వీపుపై ఎర్రగా ఉండి మిగిలిన శరీరమంతా నల్ల ఈకలు ఉంటాయి.

పింగళ - కోడి మొత్తం నల్లా ఉండి మెడ, వీపు పైన ఎర్రగా ఉండి తోక ఈకలు అక్కడక్కడా తెల్లగా ఉంటాయి.



ఇదే సమయంలో... 'కోడి రంగు - దాని లక్షణాలూ గురించి తెలుసుకుందామ్..!: ఎర్ర కోడి - ధైర్యం, వేగం, పోరాట స్వభావం నల్ల కోడి - గంభీరత్వం, ఆలోచనాత్మకత తెలుగు కోడి - ఓర్పు మిశ్రమ రంగు కోడి - అస్థిరత, మార్పులు పొడవైన మెడ కోడి (ఏ రంగుదైనా) - అప్రమత్తత, తెలివి గట్టి కాళ్ల కోడి (ఏ రంగుదైనా) - బలం, స్థైర్యం ఇప్పుడు.. కోళ్ల పందెంలో కోడిని ఏ రోజు ఏ దిశలో వదిలితే మంచి ఫలితాలు వస్తాయో చూద్దామ్..! ఆదివారం, శుక్రవారం --- ఉత్తర దిశలో సోమవారం, శనివారం దక్షిణ దిశలో మంగళవారం తూర్పు దిశలో బుధవారం, గురువారం పడమర దిశలో కోడి పందాల రకాలు!: ఇక కోడి పందాలు రెండు రకాలుగా ఉంటాయి! అవి.. కత్తి పందెం, డింకీ పందెం! ఈ సమయంలో.. కత్తి పందెంకు దించాలా లేక డింకీ పందెంకు దించాలా అనేది పూర్తిగా కోడి యజమాని ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. పోటీల్లో పాల్గొనే కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టి బరిలో దించితే దాన్ని కత్తిపందెం అంటారు. ఈ పందెంలో కత్తి దెబ్బ తట్టుకుని చివరి వరకూ ఏ పుంజు నిలుస్తుందో అదే విజేత అవుతుంది. ఈ పోటీ చాలా తక్కువ సమయమే జరుగుతుందని చెప్పొచ్చు. ఇదే క్రమంలో.. కత్తులు లేకుండా కోడి పుంజులను బరిలోకి దించితే దాన్ని డింకీ పందెం అని అంటారు. ఈ పోటీ పూర్తిగా కోడి శక్తి సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది. రెండూ మంచి శక్తిసామర్థ్యాలు కలిగి ఉంటే. ఒక్కోసారి ఫలితం చాలా ఆలస్యం అవుతుంటుంది. సాధారణంగా కత్తి పందెంలో పాల్గొనఏ కోళ్ల కంటే.. డింకీ పందెంలో పాల్గొనే కోళు చాలా ధృడంగా ఉంటాయి! అత్యంత శ్రద్ధంగా పెంపకం!: పందెం కోళ్ల పెంపమకం అంటే సామాన్యమైన విషయం కాదు. సమయానికి నాలుగు గింజలు పడేస్తే సరిపోదు. వీటికి చిన్న సైజు మిలటరీ శిక్షణ ఇస్తారని చెప్పినా అతిశయోక్తి కాదేమో. వీటికి బలవర్ధకమైన ఆహారం తినిపించడంతోపాటు రన్నింగు, స్విమ్మింగు కూడా చేయిస్తరు. శిక్షణ అనంతరం ఒంటినొప్పులు పోయేందుకు మసాజ్ చేస్తారు. ఈ క్రమంలో తొలుత ఉదయాన్నే కోడిపుంజును పరుగెత్తించి.. అది అలిసిపోయాక నోట్లో నీరు కొట్టి కఫాన్ని బయటకు తెప్పిస్తారు. అనంతరం.. పచ్చి కోడి గుడ్డు తెల్ల సొన తినిపిస్తారు. కాసేపు విశ్రాంతి అనంతరం జీడిపప్పు, బాదం, ఎండు ద్రాక్ష, ఖర్జూరం, నల్ల జీలకర్ర - గసగసాలు - తెల్ల జీలకర్ర కలిపి దంచిన మిశ్రమాన్ని ముద్దగా చేసి తినిపిస్తారు. భోజనం అనంతరం రెండు గంటలు రెస్ట్ ఇచ్చి.. ఆ తర్వాత ఈత కొట్టిస్తారు. మసాజ్ అనంతరం రాత్రికి మళ్లీ మంచి భోజనం పెట్టి విశ్రాంతి ఇస్తారు. తక్కువలో తక్కువ వీటి ఆహారానికి ఒక్కో కోడికి వారానికి 2 నుంచి 5 వేల రూపాయల వరకూ ఖర్చవుతుంది! కుక్కుట శాస్త్రంలో కోడి పుంజులకు సంబంధించి మొత్తం 27 నక్షత్రాలు ఉంటాయి. ఇక ప్రధానంగా ఏ జాములో ఏ జాతి కోడికి విజయవకాశాలు ఎక్కువగా ఉంటాయో కూడా ఈ శాస్త్రం చెబుతోంది. ఇందులో భాగంగా... భోగి రోజు ఉదయం 6:00 గంటల నుంచి 8:24 వరకూ కాకి, సేతు, నెమలి, నల్ల కొక్కిరాయి.. ఉదయం 8:24 నుంచి 10:48 వరకూ నెమలి, తెల్ల కొక్కిరాయి.. 10:48 నుంచి మధ్యానం 1:12 వరకూ డేగ, ఎర్ర కొక్కిరాయి, సేతు, మైల, గెరువ.. 1:12 నుంచి 3:36 వరకూ కాకి, నెమలి, నల్ల కొక్కిరాయి, నల్ల బొట్ల సేతు, మైల, డేగ.. 3:36 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నెమలి, ఎర్ర మైల.. 6:00 నుంచి మరుసటి రోజు తెల్లవారే వరకూ కాకి, నల్లబొట్ల సేతు, నెమలికి విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు! ఈ రోజు తూర్పు వైపు నుంచి పడమర వైపుకు విడిచి పెడితే విజయావకాశాలు ఎక్కువని చెబుతున్నారు! ఇక సంక్రాంతి రోజు ఉదయం 6:00 గంటల నుంచి 8:24 వరకూ డేగ, పింగళ, కొక్కిరాయి, గెరువ.. ఉదయం 8:24 నుంచి 10:48 వరకూ కాకి, నెమలి, నల్ల కొక్కిరాయి, సేతువ.. 10:48 నుంచి మధ్యానం 1:12 వరకూ నెమలి, మైల, .. 1:12 నుంచి 3:36 వరకూ పింగళ, కాకి, నల్లబొట్ల సేతు, నల్లకొక్కిరాయి.. 3:36 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నెమలి, తెల్లకొక్కిరాయి.. 6:00 నుంచి మరుసటి రోజు తెల్లవారే వరకూ డేగ, కొక్కిరాయి, ఎర్ర మైల, గెరువకు విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు! ఈ రోజు పడమర వైపు నుంచి పడమర తూర్పుకు విడిచి పెడితే విజయావకాశాలు ఎక్కువని చెబుతున్నారు! కనుమ రోజు ఉదయం 6:00 గంటల నుంచి 8:24 వరకూ డేగ, మైల.. ఉదయం 8:24 నుంచి 10:48 వరకూ కాకి, నల్లబొట్ల సేతువ, నెమలి, నల్ల కొక్కిరాయి.. 10:48 నుంచి మధ్యానం 1:12 వరకూ నెమలి, తెల్ల కొక్కిరాయి, కాకి .. 1:12 నుంచి 3:36 వరకూ డేగ, ఎర్ర కొక్కిరాయి, మైల, గెరువ.. 3:36 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నెమలి, కాకి, నల్ల కొక్కిరాయి, నల్లబొట్ల సేతువ, మైల.. 6:00 నుంచి మరుసటి రోజు తెల్లవారే వరకూ డేగ, మైల, గెరువకు విజయవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు! ఈ రోజు దక్షిణం వైపు నుంచి పడమర ఉత్తరం వైపుకు విడిచి పెడితే విజయావకాశాలు ఎక్కువని చెబుతున్నారు!

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
గురువారం, 15 జనవరి 2026
www.viswamvoice.com


# కోడి కత్తితో తెగిన నిషేధ ఆంక్షలు...

**కత్తులతో కాలు దువ్వుతున్న పుంజులు - కనుమరుగైన అధికార యంత్రాంగం - నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా కోడిపందాలు**
**మారేడుబాకా బరుల ఏర్పాటుల్లో వివాదం - వైసిపి నాయకుల బరి ఏర్పాట్లు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం**

## అధికారం ఎల్లప్పుడూ శాశ్వతం కాదు : ఎమ్మెల్సీ తోట

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్** : మండపేట పట్టణంలో కోడిపందాలు అంచనాలకు మించి జోరుగా సాగుతున్నాయి. హైకోర్టు నిషేధ ఆదేశాలు, పోలీసువారి హెచ్చరిక ప్రకటనలు,మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహశీల్దార్ అమలు చేసిన సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ లు సైతం పందెం రాయుళ్లు కోడికి కట్టిన కత్తి తో తెంపినట్లు నిషేధ ఆంక్షలు తెగిపోయాయి. భోగి పండుగ ఉదయం నుంచే కోడిపందాలు ఆరంభమయ్యాయి. మండపేట పట్టణంలో గొల్లపుంతకు వెళ్లే రోడ్డులో మూడు బరులు ఏర్పాటు చేశారు అక్కడ అయితే జన సమూహంతో గొల్లపుంత కాలనీకి వెళ్లే మార్గమంతా ట్రాఫిక్ తో నిండిపోయింది. గొల్లపుంత కాలనీకి వెళ్లే వారందరూ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి సతమత మయ్యారు. ప్రతి ఏడాది మారేడుబాక పులగుర్త శివారు లో రెండు చోట్ల బరులు ఏర్పాటు చేస్తారు. వైసిపి నాయకుడు బిసి నేత ఓ బరిని నిర్వహించగా మరో బరిని కూటమి నాయకులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం బరి ఏర్పాట్లల్లో వివాదం చేలరేగింది. దీంతో పోలీసులకు ఇక్కడ శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని సమాచారం అందడంతో టౌన్ సిఐ సురేష్ బరులను అడ్డుకున్నారు. ఇక్కడ శాంతిభద్రతలు సమస్య తలెత్తుతుందని తమకు సమాచారం ఉందన్నారు. దీంతో



మండపేట పట్టణ పరిధిలోని గొల్లపుంతలో ఉన్న మూడు బరులు భోగి ఉదయం నుంచే ఆరంభం అయ్యాయి. రూరల్ ప్రాంతంలో కూడా కోడి పందాలు నిర్వహణ చేపట్టారు. కాగా మారేడుబాక లో మాత్రం నిలిచిపోయింది. దీంతో వైసిపి నాయకుల బరి నిర్వహించకుండా అధికార పార్టీ అడ్డుకుంటుందని ఆరోపిస్తూ స్థానిక నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన అక్కడికి చేరుకొని సి ఐ తో చర్చించారు. మండపేట టౌన్ పరిధిలో అన్నిచోట్ల నిలిపివేయాలని లేనిపక్షంలో ఇక్కడ కూడా పందాలకు అవకాశం ఇవ్వాలంటూ ఆయన పలుమార్లు విజ్ఞప్తి చేశారు. దీనికి సి ఐ నిరాకరించారు. వీరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరికీ సంతోషాన్ని అందజేయాలని కోరారు. గత వైసీపీ హయంలో సంక్రాంతి సందర్భంగా రాజకీయలకు అతీతంగా అందరికీ అవకాశం ఇచ్చామన్నారు. ఆ సమయంలో ఈవిధంగా ఎవరిని తము అడ్డుపెట్టలేదని పేర్కొన్నారు. ఇపుడు కేవలం వైసిపి బీసీ నేతకు సంబంధించిన బరి నీ ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి నాయకులు ఏర్పాటు చేసిన బరిని అడ్డుకోవడం దారుణమని విమర్శించారు. అధికార పార్టీకి మాత్రమే సంక్రాంతి పండుగా అంటూ ప్రశ్నించారు. ఇది ఎక్కడి రాజ్యాంగం అంటూ నిలదీశారు. ఇది న్యాయమా అంటూ అధికారం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. పార్టీ పరంగా విభజించి అధికారాన్ని ఉపయోగించి ఇక్కడ పందాలు వేయడం వీల్లేదనీ చెప్పడం సిగ్గుచేటని ఆరోపించారు. గొల్లపుంత రోడ్ లో ఎందుకు అనుమతి ఇచ్చారని నిలదీశారు. అక్కడ బోర్డులు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపించారు. వైసీపీ నాయకులు చేస్తేనే శాంతిభద్రతల సమస్య వస్తాయా అంటూ నిలదీశారు. ఇది దుర్మార్గమని పేర్కొన్నారు. మండపేట టౌన్ పరిధిలో ఉన్న అన్ని సంక్రాంతి కోడిపందాల బరులను ఆపాలని డిమాండ్ చేశారు. తాను చేతులు కట్టుకుని కూర్చోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల రాయవరంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోడిపందాల గురించి మాట్లాడారని ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని నిలదీశారు. పండుగ అనేది అధికార పార్టీకేనా అన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల మీద కక్ష కట్టడాన్ని తప్పు పట్టారు. సామాన్యులకు కోటీశ్వరులకు పండగ ఒకటేనని పేర్కొన్నారు. తమ పార్టీ నీ అడ్డుకొంటూ తప్పుడు సాంప్రదాయం తీసుకువస్తున్నారని విమర్శించారు. ఒకచోట ఆడించి ఒకచోట నిలిపివేయడం తగదని పేర్కొన్నారు. అన్నిచోట్ల ఆపివేస్తే తాము సహకరిస్తామని పేర్కొన్నారు. అధికార పార్టీ మద్దతు ఉన్నచోట ఆడిస్తాం ఇక్కడ నిర్వహించమని చెప్పడం తగదని పేర్కొన్నారు. పండుగ పూట తమందర్నీ తీసుకుని జైల్లో పెట్టే ఆలోచనతో ఉన్నట్లున్నారని అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని పేర్కొన్నారు.





సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించిన

# బీజేపీ రూరల్ శ్రేణులు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్** : భోగి సంక్రాంతి పురస్కరించుకొని హుక్కుంపేట పంచాయతీ కార్తికేయనగర్‌లో పరిసర ప్రజల మధ్యలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా ఐ.టి సెల్ కన్వీనర్ అత్తిలి పోసేశ్వరరావు, ముద్రగడ సూర్యచంద్ర మోహన్,పోతురాజు శ్రీనివాసరావులు కలిసి నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ కి జడ్జిగా బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, మహాత్మా పాఠశాల ప్రిన్సిపల్ అత్తిలి భాగ్యజ్యోతి కలిసి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో భారతీయ పండుగలు ముఖ్య భూమికను నిర్వహిస్తాయని అన్నారు, ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని గెలిచిన వారికి ప్రధమంగా ఐదుగురికి నగదు బహుమతిని, పాల్గొన్న వారు అందరికీ కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు, ఓబిసి జిల్లా అధ్యక్షులు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, మట్టా నాగబాబు, టిడీపి గ్రామ అధ్యక్షులు దుద్దుపూడి రమేష్, బొప్పన శ్రీనివాస్, బొప్పన నానాజీ, కాలెపు సత్య సాయిరాం బీసీ కార్పొరేషన్ డైరెక్టర్., యానాపు ఏసు, కరుటూరి శ్రీనివాసరావు, తనుబుద్ధి సూర్య భాస్కర్ రావు, మన్నెం శ్రీనివాస్, ఎన్.వి.బి.ఎన్.ఆచారి,కందికొండ రమేష్,నందివాడ సత్యనారాయణ,బండి సత్యప్రసాద్, వంకా యర్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

భోగి పర్వదినాన సాయిబాబా గుడిలో

# ప్రత్యేక పూజలు

**ధర్మకర్త కాసా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులచే వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్** : తర్వాణీపేట సాయిబాబా ఆలయంలో భోగి పండుగ పురష్కరించుకొని బాబాకు ఆలయ అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం భోగిరోజున నిరుపేదలకు ఆలయ ధర్మకర్త కాసా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులచే దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా బోగినాడు దుప్పట్ల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కాసా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం స్థాపించిన సాయిబాబా ఆలయం లో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం, ప్రతి గురువారం అన్నప్రసాద వితరణ చేస్తున్నారని అన్నారు. సాయికృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వీదజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం సుమారు 500 మందికి పైగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ గుండు తాతరాజు,కోనసత్యనారాయణ, సత్తిబాబు సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

**తెలుగు సంప్రదాయాలు ప్రజలందరికీ తెలిసేలా వేడుకలు - పలువురు ప్రముఖులను సత్కరించిన టీకే**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** : బుధవారం ఉదయం రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ మరియు పీ.జీ.కళాశాలల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వరరెడ్డి, డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ పర్యవేక్షణలో మున్సిపల్ కాలనీ గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,మాజీ గుడా చైర్మన్ గన్నికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అమర్ జహా బేగ్, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు షఫీ బేగ్, డాక్టర్ కే.కే సంజీవరావు, డాక్టర్ రాజశేఖర్, కిశోర్‌కుమార్ జైన్, మేడవరపు భద్రందొర, బెజవాడ రంగారావు,జాలా నటరాజ్, మహమ్మద్ ఫసివుల్లా బేగ్, తాడి సూరిబాబు, కాకర్ల హరిబాబు, రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మునిసిపల్ కాలనీ వాసులు వెంట రాగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి సత్య సౌందర్య,మితాక్షి మేఘన్ రెడ్డిలు కలసి సుందరంగా అలంకరించిన దుగలు,కర్రలను వెలిగించి భోగిమంటలు వేశారు. గంగిరెద్దుల మేళం, హరిదాసు కీర్తనలు, పిల్లల డాన్సులు, ఎడ్లబండ్లు, గుర్రాల స్వారీ కోడిపందాలు, సోదమ్మ వంటివి సంక్రాంతి సంబరాలకు వచ్చిన వారికి కన్నుల విందుగా ఆనందాన్ని కలుగజేసాయి. ఈ సంక్రాంతి సంబరాలకు కర్ర సాము, పొట్టేలు విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన అతిథులు అందరూ మాట్లాడుతూ విశ్వేశ్వర రెడ్డి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ మున్సిపల్ కాలనీ గ్రౌండ్‌లో నిర్వహించే సంక్రాంతి సంబరాల కు ప్రతి ఒక్కరిని పిలిచి చేయడం చాలా అభినందనీయమని అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు పెట్టగా వాటిలో మొదటి విజేతగా నిలిచిన పి.సునీతకి ఐదు వేల రూపాయలు, రెండవ విజేతగా నిలిచిన డీ. లాస్యకి మూడు వేల రూపాయలు, మూడవ విజేతగా నిలిచిన ఏ.శ్రావణికి రెండు వేల రూపాయలు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకి, మాజీ గుడా చైర్మన్ గన్ని కృష్ణకి, సిపిఐ రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి టి.మధుకి, పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బేగ్‌కి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజుకి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు అమర్జహ బేగ్‌కి, కేకే సంజీవరావుకి, గౌతమి జీవ కారుణ్య సంఘం మాజీ చైర్మన్ బర్రె కొండబాబుకి శాలువా కప్పి, మెమొంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. సంక్రాంతి సంబరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి విశ్వేశ్వర రెడ్డి సాంప్రదాయ వంటకాలైన అరిస, పోకుండా ఇచ్చినారు. టగాఫ్‌ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ.కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మున్సిపల్ కాలనీ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినీ పరిశ్రమలో

# క్రమశిక్షణకు మారుపేరు శోభన్ బాబు

**అందాల నటుడు నటభూషణ శోభన్ బాబు 90వ జయంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** : అందాల నటుడు, అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నటభూషణ్ శోభన్ బాబు 90వ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం గోదావరి బండ్ రోడ్ లోగల శోభన్ బాబు విగ్రహానికి అభిమానులు. పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి గౌరవ అధ్యక్షులు అల్లు బాబీ,సలహాదారు బళ్ళా శ్రీనివాసరావు, సేవా సమితి అధ్యక్షులు కొనగళ్ళ శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి పూడి శ్రీనివాస్,బట్టిప్రోలు శ్రీనివాస్(భీమవరం), సోగ్గాడు ప్రసాద్‌లు మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఎందరికో ఆదర్శప్రాయులై, ప్రేక్షకుల హృదయాలలో తమ విలక్షణమైన నటనతో చిరస్థాయిగా నిలిచిపోయిన నటుడు శోభన్ బాబు అని,అయన జ్ఞాపకార్థం ప్రతీ ఏటా జయంతి నాడు వర్ధంతి నాడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది నుండి ప్రతీ ఏడాది సోగ్గాడు శోభన్ బాబు అవార్డును గ్లామర్ హీరోకి ఇవ్వడానికి నిర్ణయించామని ఈ ఏడాది శోభన్ బాబు జయంతి ని పురస్కరించుకుని హీరో సిద్దూ జొన్నలగడ్డ(డీజే టిల్లు)కు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కే ఆనంద్,ఏ అన్నవరం,పేపర్ మిల్లు శర్మ, డాక్టర్ న్యూటన్, కేఎస్ ప్రకాశరావు, డి శ్రీనివాస్, జి సింహాచలం,ఎం మల్లికార్జున రావు, ఎస్వీవీ సత్యనారాయణ, ప్రకాష్,తణుకు, భీమవరం, కాకినాడ అభిమానులతో పాటు అనేక మంది అభిమానులు పాల్గొన్నారు,అలాగే అందరికీ మిఠాయిలు పంచారు. అనంతరం వైజాగ్ త్రినాథ్,విజయభాస్కర్ లు ఏర్పాటు చేసిన శోభన్ బాబు 90సంవత్సరాల జన్మదిన కానుక పుస్తకాలను ఆవిష్కరించారు. శోభన్ బాబు సేవా సమితి సభ్యులు ఆకుల సూర్యప్రకాశరావు(ధవళేశ్వరం)తుంటి ఆపరేషన్ నిమిత్తం 5000/-లు ఆర్థిక సహకారం అందజేశారు.

# బీబీజీ సంక్రాంతి సంబరాలు

- లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ..
- కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు త్వరపడండి

"పారదర్శకత,కస్టమర్ల" సంతృప్తికే మామొదటి ప్రాధాన్యత..



**భీమవరం, విశ్వం వాయిస్ న్యూస్** : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారు లకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన వి. కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,000 గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.

**కొత్త ఆఫర్:**

ఉచిత రిజిస్ట్రేషన్, స్మార్ట్ టీవీ...వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్‌మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను (ఈ రోజుల్లో జీఖఅ 14 నుండి 16 వరకు వర్తిస్తుంది.

**కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్:**

ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయనున్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం వినియోగదారులు 040 - 6903 2244 నంబర్‌ను సంప్రదించవచ్చు లేదా https://amaravati.bbgindia.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.



ప్లాట్ విన్నర్ కిరణ్ కుటుంబం

# శబరిమలలో మకర జ్యోతి దర్శనం.. తన్మయత్వానికి లోనైన అయ్యప్ప భక్తులు





అయ్యప్ప స్వాముల కళ్లలో వెలుగులు నింపే అద్భుత ఘట్టం సాక్షాత్కారమైంది. సాక్షాత్తు మణికంఠుడే జ్యోతి స్వరూపుడై దర్శనమిచ్చిన ఈ శుభ తరుణాన లక్షలాది మంది భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. అయితే, భక్తుల రద్దీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉండటంతో.. అధికారులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి పలు ఆంక్షలు విధించారు. ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న తరుణం! మకరజ్యోతి దర్శనం సాక్షాత్కారమైంది. జ్యోతి దర్శనంతో భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. భక్తులు పొన్నంబలమేడు దగ్గర ఆకాశంలో కనిపించే దివ్యమైన జ్యోతిని దర్శించారు. అయ్యప్ప భక్తులు చేతులు జోడించి శరణం జపిస్తూ మకర జ్యోతిని వీక్షించారు. ఈ అపురూప ఘట్టాన్ని కళ్లారా చూసేందుకు వేలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు అధికారులు. రద్దీని నియంత్రించేందుకు దర్శన కోటాను అధికారులు క్రమబద్ధీకరించారు.

శబరిమల దేవస్వం బోర్డు కఠిన నిబంధనలు

జ్యోతి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శబరిమల దేవస్వం బోర్డు కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. భక్తులు ఇబ్బంది పడకుండా ముందస్తుగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి మాత్రమే దర్శనాలు కల్పిస్తున్నారు. పంబ, పులిమేడ్, నీలికల్ ప్రాంతాల్లో జ్యోతి వీక్షణకు ఏర్పాట్లు చేశారు. ఇరుముడులతో వచ్చిన అయ్యప్పలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల భద్రత కోసం శబరిమల మార్గాల్లో, సన్నిధానం దగ్గర అదనపు పోలీసు బలగాలను, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు.

కాలినడక మార్గాలు, వాహనాల రాకపోకలపై ఆంక్షలు

భక్తుల రద్దీ దృష్ట్యా కాలినడక మార్గాల్లోనూ, వాహనాల రాకపోకల పైనా కేరళ పోలీసులు ఆంక్షలు విధించారు. భక్తులు తమ వ్యక్తిగత వాహనాలను నీలక్కల్ వద్ద కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని, అక్కడి నుండి ప్రత్యేక బస్సుల ద్వారా పంబాకు చేరుకోవాలని సూచించారు. అటవీ మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుల సూచనలు పాటించాలని, ప్రయాణ ప్రణాళికలను అధికారుల ఆదేశాలకు అనుగుణంగా మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా "స్వామియే శరణం అయ్యప్ప" అనే శరణుఘోషతో శబరిమల అంతా ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిపోయింది. ఆ దివ్య జ్యోతి దర్శనంతో భక్తులంగా మనసునిండా ఆ అయ్యప్పను నింపుకుని తిరిగి ఇళ్లకు పయనమయ్యారు. మకర జ్యోతి.. మకర విళుక్కు.. రెండూ మణికంఠుడి మహిమాన్వితాలకు ప్రతీకలే. మకర జ్యోతి..అయ్యప్ప తేజోమయ నక్షత్రం.మకర విళుక్కు..అయ్యప్పకు గిరిపుత్రుల దీపనీరాజనం. నిత్యం యోగముద్రలో ఉండే మణికంఠుడు, భక్తులను అనుగ్రహించడానికి సంక్రాంతి రోజు తన తపస్సుకు విరామం ఇచ్చి జ్యోతి రూపంలో దర్శనం ఇస్తారనేది భక్తుల విశ్వాసం. కందమాల పర్వతంలో ఋషులు, దేవతలు అయ్యప్పకిచ్చే హారతే మకర జ్యోతి అని భావిస్తారు భక్తులు. సాక్షాత్తూ అయ్యప్పస్వామి ఈ జ్యోతి రూపంలో దర్శనమిస్తాడని నమ్ముతారు. ముల్లోకాలను కరుణిస్తూ పొన్నంబళమేడు నుంచి మూడు సార్లు మకర జ్యోతి దర్శనం.. ఈ అద్భుత దృశ్యంతో అశేష భక్తులకు కలిగే ఆధ్యాత్మిక అనుభూతి గురించి చెప్పతరమా! అయప్ప నామస్మరణలతో భక్త పారవశ్యం అనిర్వచనీయం. మకర జ్యోతి దర్శనానికి ముందు సన్నిధానంలో వైభోవోపేతంగా వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. పందళరాజ వంశీయులు తిరువాభరణలతో కూడిన మూడు పెట్టెలను శిరస్సున పెట్టుకొని సన్నిధానం చేరుకున్నారు. ఆ సమయంలో గరుడ పక్షి ఆకాశంలో విహరించింది. ఆ దృశ్యాలను భక్తులు ఎంతో ఆసక్తితో చూశారు. అక్కడి వాతావరణం ఒక్కసారిగా భక్తిభావంతో ఉద్వేగభరితంగా మారింది. సన్నిధానం చేరుకున్న పందళరాజ వంశీయులను ఆలయ ప్రధాన తంత్రి సాదరంగా స్వాగతించారు. మూడు పెట్టెల్లోని స్వర్ణాభరణాలను స్వామికి అలంకరించారు. ఆ తరువాతే ఆకాశ దీపంలా పొన్నాంబలమేడులో మకర జ్యోతి దర్శనం అయింది. మకర జ్యోతిని ముమ్మారులు తనివితీరా దర్శించి..ఇరుముడి సమర్పించి..ధన్యోహం ఓ శబరీశా అంటూ మాటలకందని ఆధ్యాత్మికానందాన్ని పొందారు స్వాములు.

# హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ రిపోర్ట్ వచ్చేసింది..

## భారత్ ఏ ప్లేస్‌లో ఉంది? పాకిస్థాన్ స్థానం ఎంతంటే?




ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల హెన్లీ ఇండెక్స్ 2024 విడుదలైంది. ఈ జాబితాలో భారత్ ఐదు స్థానాలు మెరుగుపడి 80వ ర్యాంక్‌ను సాధించింది. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పుడు 55 దేశాలకు వీసా లేకుండా లేదా వీసా ఆన్ అరైవల్‌తో ప్రయాణించవచ్చు. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల కొత్త జాబితా విడుదల అయింది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026 వివిధ దేశాల పాస్‌పోర్ట్‌ల బలాన్ని అంచనా వేస్తుంది. ఈసారి భారత పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ మెరుగుపడింది. మునుపటి ర్యాంకింగ్‌తో పోలిస్తే భారత్ ఐదు స్థానాలు మెరుగుపర్చుకుంది. కానీ భారత్ ఇప్పుడు అగ్రరాజ్యాలతో అన్ని విషయాల్లో పోటీ పడుతుంది కనుక, వాటితో పోల్చుకుంటే మాత్రం చాలా వెనుకబడి ఉంది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026లో భారతదేశం 80వ స్థానంలో ఉంది. గత సంవత్సరం భారత్ 85వ స్థానంలో ఉంది. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పుడు వీసా లేకుండా లేదా వీసా ఆన్ అరైవల్‌తో 55 దేశాలకు ప్రయాణించవచ్చు. 2025లో భారత్ 85వ స్థానంలో ఉన్న సమయంలో ఇండియన్ పాస్‌పోర్ట్‌లతో 57 దేశాలకు వీసా-రహిత లేదా ఇ-వీసా ప్రవేశం లభించింది. 2024లో భారతదేశం 80వ స్థానంలో ఉంది. ఈసారి ప్రపంచంలోనే అత్యంత బలమైన పాస్‌పోర్ట్‌లు ఆసియా నుంచే ఉన్నాయి. సింగపూర్ అగ్రస్థానంలో నిలవగా, జపాన్, దక్షిణ కొరియా రెండవ స్థానంలో ఉన్నాయి. సింగపూర్ పాస్‌పోర్ట్ హోల్డర్లు వీసా లేకుండా 192 దేశాలకు ప్రయాణించవచ్చు. జపాన్, దక్షిణ కొరియా పౌరులు 188 దేశాలలో ఈ ప్రత్యేక హక్కును కలిగి ఉన్నారు. డెన్మార్క్, స్విట్జర్లాండ్, స్వీడన్, స్పెయిన్, లక్సెంబర్గ్ మూడవ స్థానాన్ని పంచుకున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు 186 దేశాలకు వీసా రహిత ప్రయాణాన్ని అందిస్తున్నారు. ఈ యూరోపియన్ దేశాల బలమైన దౌత్యం, స్థిరమైన విధానాలు వాటి ర్యాంకింగ్‌లలో ప్రతిబింబిస్తాయి. ఈసారి ఖావాజు అనూహ్యంగా మెరుగైన ప్రదర్శన కనబరిచింది, ఐదు స్థానాలు ఎగబాకి 5వ స్థానానికి చేరుకుంది. 2026 నుండి ఖావాజు 149 దేశాలకు వీసా రహిత ప్రవేశాన్ని పొందింది. గతసారి టాప్ 10 నుండి తప్పుకున్న అమెరికా ఈసారి తిరిగి 10వ స్థానానికి చేరుకుంది.

**బలహీనమైన పాస్‌పోర్ట్‌లు**

ఈ జాబితాలో ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో ఉంది, 191వ స్థానంలో ఉంది. ఆఫ్ఘన్ పాస్‌పోర్ట్ 24 దేశాలకు మాత్రమే వీసా రహిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. పాకిస్తాన్ కూడా 98వ స్థానంలో ఉంది.

## పునాది పనిలో

# బయటపడిన లంకె బిందె..!

## లోపల ఉన్నది చూస్తే..




ఊహించుకోండి.. మీరు కొత్తగా ఇల్లు కట్టుకోబోతున్నారు. ఇంటి నిర్మాణం కోసం పునాదులు తవ్వుతుండగా లక్షల విలువైన నిధి దొరికితే ఎలా ఉంటుంది..? మీ ఆనందానికి అవధులు లేకుండా పోతుంది. అది మీకు చాలా మంచి రోజు అవుతుంది. అలాంటి సంఘటన ఒకటి కర్ణాటక రాష్ట్రంలో వెలుగు చూసింది. గడగ్ జిల్లాలోని చారిత్రాత్మక లక్కుండి గ్రామంలో ఒకరికి అదృష్ట నిధి లభించింది. దాంతో వారు ఏం చేశారో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే....

కర్ణాటకలోని గడగ్ జిల్లాలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.దేవాలయాలు, చాళుక్య యుగం వాస్తుశిల్పానికి ప్రసిద్ధి చెందినది ఈ ప్రాంతం. ఇటీవల ఇక్కడ పురాతన బంగారు ఆభరణాల పెద్ద నిధిని గుర్తించటం విస్తృత చర్చకు దారితీసింది. ఈ నిధి జనవరి 10 శనివారం రోజున ఒక నివాస స్థలం పునాది తవ్వకం సమయంలో బయటపడింది. పునాది తవ్వుతుండగా రాగి కుండలో భద్రపరిచిన బంగారు నిధి బయటపడింది. ప్రజ్వల్ అనే 8వ తరగతి విద్యార్థి మొదట దీనిని గమనించి అందరికీ సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు నిజాయితీగా పోలీసులకు, జిల్లా యంత్రాంగానికి తెలియజేశారు. ఆ నిధిని అప్పగించారు. ఈ చర్యకు ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇదిలా ఉండగా, మీడియాతో మాట్లాడిన గడుగన జిల్లా మేజిస్ట్రేట్ సి.ఎన్. శ్రీధర్ మాట్లాడుతూ.."జనవరి 10న లక్కుండి గ్రామంలో రిట్టి ఇంటి పునాదిని తొలగిస్తుండగా బంగారు నిధి బయటపడిందని చెప్పారు. ఆయన కుమారుడు ప్రజ్వల్ అందరికీ సమాచారం అందించాడు. దీని గురించి సీఎంతో మాట్లాడినప్పుడు, దానిని భద్రపరచాలని ఆయన ఆదేశించారు. దొరికిన బంగారు నిధి ప్రస్తుతం జిల్లా పరిపాలన ఖజానాలో ఉందని తెలియజేశారు. భారత పురావస్తు సర్వే అధికారి రమేష్ మూలిమణి తన ప్రకటనతో గందరగోళం సృష్టించారు. ఆ భూమిలో రూ. 10 కంటే ఎక్కువ విలువైనది ఏదైనా దొరికితే, అది ప్రభుత్వానికి చెందినదిగా ప్రకటించారు. ఆ నిధి గురించి నిపుణులైన అధికారుల నేతృత్వంలో దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.. ఆ తర్వాత, అది ఎవరిది, ఏ కాలం నాటిదో గుర్తించేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. నిబంధనల ప్రకారం..ఆ భూమిని ఆక్రమించాల్సి వస్తే అది కూడా చేస్తామని ఆయన తెలియజేశారు. ఇకపోతే, అక్కడ దొరికిన నిధి వివరాలను కూడా వెల్లడించారు. అక్కడ లభించిన మొత్తం బంగారం బరువు సుమారు 470 గ్రాములుగా గుర్తించారు.

అందులో 1 బ్రాస్లెట్ ముక్క -33 గ్రాములు

1 నెక్లెస్ ముక్క -12 గ్రాములు 1

నెక్లెస్ ముక్క -44 గ్రాములు 1

నెక్లెస్ ముక్క - 137 గ్రాములు 49 గ్రాములు 5 పెద్ద బుల్లెట్లు -34 గ్రాములు 2 పెద్ద బుల్లెట్లు -17 గ్రాములు 1 పెద్ద బుల్లెట్లు, 1 చిన్న బుల్లెట్లు - 11 గ్రాములు (రెండు సెట్లు ) 23 గ్రాములు 3 -3 గ్రాములు 22 చిల్లులు గల ప్లేట్లు -48 గ్రాములు 1 శిథిలమైన కుండ, 1 మూత మరియు 3 చిన్న ముక్కలు -634 గ్రాములు (రాగి కుండతో సహా)

# ఛీ.. వ్యాక్.. మనిషి మాంసం ఎలా రా?..

## వ్యక్తిని హత్య చేసి.. మృతదేహాన్ని ఇంటితీసుకెళ్లి మరీ



పశ్చిమ బెంగాల్‌లో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఓ వ్యక్తి శ్మశాన వాటిక సమీపంలో తిరుగుతున్న ఓ మానసిక వికలాంగుడైన వృద్ధుడిని హత్య చేసి అనంతరం అతని మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లి తినేందుకు ప్రయత్నించాడు. విషయం వెలుగులోకి రావడంతో సదరువ్యక్తిని అరెస్ట్ పీఎస్ తరలించారు పోలీసులు.ఓ వ్యక్తి శ్మశానం సమీపంలో తిరుగుతున్న వృద్ధుడిని చంపి అతని మాంసాన్ని తినాలని ప్లాన్ చేసిన ఘటన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బెహార్ జిల్లాలోని దిన్హాటా ప్రాంతంలో వెలుగు చూసింది. ఈ హత్య కేసులో అరెస్టైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని విచారించగా.. వృద్ధుడిని చంపి అతని మాంసాన్ని తినాలని ప్లాన్ చేసినట్టు ఒప్పుకున్నాడని.. కానీ ప్రయత్నాలు విఫలమవడంతో మృతదేహాన్ని కుర్షాహత్‌లోని ఒక చెరువులో పడేసినట్టు అంగీకరించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. జనవరి 10, శనివారం, ఉత్తర బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లా దిన్హాటా ప్రాంతంలోని ఒక శ్మశాన వాటిక సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. అయితే మృతదేహం మెడపై కొరికిన గాయాలు కనిపించడంతో ఎవరో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ నిజాలు తెలిశాయి. ఈ ఘటనపై దిన్హతా సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ధీమాన్ మిత్రా మాట్లాడుతూ, ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఫిర్దౌస్ ఆలం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని.. విచారణలో నిందితుడు గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. అనంతరం ఆ మృతదేహాన్ని తన ఇంటికి తీసుకెళ్లి నీటితో పూర్తిగా శుభ్రం.. మాంసాన్ని తినాలని ప్లాన్ చేసినట్టు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. అయితే చనిపోయిన వ్యక్తి ఒక మానసిక వికలాంగుడని పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలను రాబట్టేందుకు అతన్ని కస్టడీలోకి తీసుకునేందుకు కోర్టు ఎదుట హాజరు పర్చారు పోలీసులు. దీంతో కోర్టు నిందితుడిని పోలీస్ కస్టడీకి అనుమతించింది. దీంతో అతన్ని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు.. అతన్ని మరింత ముమ్మరంగా విచారిస్తారు.

బిజినెస్ వాయిస్

# డ్రీమ్ టీవీ ఇప్పుడు డిస్కౌంట్‌లో..

## సగం ధరలో 55 అంగుళాల స్మార్ట్ ఎల్ఇడి టీవీ! ఆఫర్ మిస్ అవ్వకండి!




పండగ రోజు ఇల్లంతా వెలుగులతో మెరిసిపోతుంది. ఇంట్లోని వారంతా ఒక్కచోట చేరిన వేళ చిరునవ్వులు విరబూస్తాయి. అప్పుడే ఆన్ చేసిన కొత్త టీవీ ఉంటే.. ఆ సంతోషం రెట్టింపు అవుతుంది. పెద్ద స్క్రీన్, క్లియర్ సౌండ్‌తో ప్రతి సీన్ నిజంగా మన ముందే ఉన్నట్టుగా అనిపిస్తుంది. పిల్లల ఆనందం, పెద్దల ఆశ్చర్యంతో ఈసారి పండగ మరింత స్పెషల్ అవుతుంది..ఎందుకంటే కొత్త టీవీ అంటే కేవలం గాడ్జెట్ కాదు, కుటుంబంతో కలిసి పంచుకునే ఆనందం. ఈ పండగకి మీరు కొత్త టీవీ కొనాలని చూస్తున్నారా? ఇప్పుడే సరైన నిర్ణయం తీసుకోండి! ఈ పండగక్కి మీరు కొత్త టీవి కొనాలని చూస్తున్నారా..? అయితే, ఇది మీకు సువర్ణావకాశం.. తక్కువ ధరకు 55 అంగుళాల స్మార్ట్ **LED** టీవీని కొనుగోలు చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం. స్మార్ట్ టీవీలతో సహా ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు త్వరలో పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే మీరు ఫ్లిప్‌కార్ట్‌లో 32 అంగుళాల టీవీ ధరకే 55 అంగుళాల స్మార్ట్ టీవీని కొనుగోలు చేయవచ్చు. **TCL, Realme, Sony, Foxconn** వంటి బ్రాండ్‌ల నుండి స్మార్ట్ టీవీలను 74శాతం వరకు తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. మీరు ఈ పెద్ద స్క్రీన్ స్మార్ట్ టీవీలను రూ.25,000 కంటే తక్కువ ధరకు మీ ఇంటికి తీసుకురావచ్చు. ఆయా టీవీల ధరలు ఎంత తగ్గింపుతో వస్తున్నాయో ఇక్కడ చూద్దాం.. సోనీ బ్రావియా 55అంగుళాల **LED** స్మార్ట్ టీవీని 36శాతం తగ్గింపుతో విక్రయిస్తున్నారు. ఈ స్మార్ట్ టీవీ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.57,990కి లభిస్తుంది. కానీ, దీని అసలు ధర రూ.91,900. దీని లక్షణాలలో 40ఔ స్పీకర్ కూడా ఉంది. ఇది **Google Android** ప్లాట్‌ఫామ్‌పై నడుస్తుంది. **TCL** 55-అంగుళాల **LED** స్మార్ట్ టీవీ ధరలో 64శాతం తగ్గింపు ఉంది. ఈ స్మార్ట్ టీవీ రూ.32,990 కు లభిస్తుంది. కానీ, దీని అసలు ధర రూ.93,999. మీరు ఈ టీవీపై రూ.6,500 వరకు ఆదా చేయవచ్చు. ఈ స్మార్ట్ టీవీ 24ఔ స్పీకర్లతో వస్తుంది. ఈ టీవీపై కంపెనీ రెండేళ్ల వారంటీని అందిస్తోంది. 55-అంగుళాల **LED** స్మార్ట్ టీవీని కేవలం రూ.27,999కి కొనుగోలు చేయవచ్చు. ఈ స్మార్ట్ టీవీ 57శాతం తగ్గింపుతో లభిస్తుంది. ఈ స్మార్ట్ టీవీ అసలు ధర రూ.65,399. ఈ టీవీ కొనుగోలుతో రూ.6,500 ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. ఫాక్స్‌కాన్ బ్రాండ్ నుండి 55-అంగుళాల **QLED** అల్ట్రా **HD** స్మార్ట్ టీవీ కేవలం రూ.24,999కే లభిస్తుంది. ఈ స్మార్ట్ టీవీ ధర 74శాతం వరకు తగ్గింది. దీని అసలు ధర రూ.98,990. ఇది **Google Android TV** ప్లాట్‌ఫామ్‌పై నడుస్తుంది. 30ఔ స్పీకర్‌ను కలిగి ఉంది.

# వెండి ధర తగ్గుతుందా..?

### ఈ టైమ్‌లో వెండిపై పెట్టుబడి పెట్టడం సరైందేనా? నిపుణులు ఏమంటున్నారంటే..?



2025లో వెండి ధరలు విపరీతంగా పెరిగి 2026లోనూ దూసుకుపోతున్నాయి. పెట్టుబడిదారులు సందిగ్ధంలో ఉన్నప్పటికీ, ఆర్థిక నిపుణులు వెండిలో పెట్టుబడికి ఇదే సరైన సమయం అంటున్నారు. ముఖ్యంగా టాటా, జెరోధా సిల్వర్ జుఖీలు రూ.25కే అందుబాటులో ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, సౌరశక్తి రంగాల నుండి స్థిరమైన డిమాండ్, సరఫరా పరిమితులు ధరల పెరుగుదలకు కారణం. 2025లో బంగారంతో పాటు వెండి ధరలు కూడా దూసుకెళ్లాయి. బంగారం ధర 60 నుంచి 70 శాతం వరకు పెరిగితే.. వెండి దాన్ని మించి దాదాపు 120 శాతానికిపైగా పెరిగింది. ఈ ధరల పెరుగుదల చూసి వెండిని కొనుగోలు చేసేవారు ఆందోళన చెందుతున్నారు. కానీ దానిపై పెట్టుబడి పెట్టిన వారు సంతోషంగా ఉన్నారు. అయితే 2026లో కూడా వెండి దూకుడు తగ్గలేదు. రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో వెండిలో పెట్టుబడి పెట్టాలా వద్దా అనే విషయంలో పెట్టుబడిదారులలో గందరగోళం ఉంది. మరి దీనిపై ఆర్థిక నిపుణులు ఏం అంటున్నారో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. వెండిలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇది గొప్ప సమయం అని నిపుణులు అంటున్నారు. టాటా సిల్వర్ ఇటిఎఫ్, జెరోధా సిల్వర్ ఇటిఎఫ్ యూనిట్‌కు కేవలం రూ.25కే అందుబాటులో ఉన్నాయి. అందువల్ల 2026లో వెండిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించడానికి ఇదే సరైన సమయం. 2025లో రికార్డు గరిష్ట స్థాయిని తాకిన తర్వాత, వెండి ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. ఇది పెట్టుబడిదారులలో ఆందోళనను సృష్టించింది. వెండి ధర అప్పుడప్పుడు భారీగా తగ్గినప్పటికీ, ఈ తగ్గుదల తాత్కాలికమేనని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఎలక్ట్రానిక్స్, సౌరశక్తి, విద్యుదీకరణ రంగాలలో వెండికి స్థిరమైన డిమాండ్ ఉంది. సరఫరా పరిమితులు కూడా మార్కెట్లో కొరతను సృష్టిస్తున్నాయి. దీనివల్ల వెండి డిమాండ్ తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. వడ్డీ రేటు కోతలు, భౌగోళిక రాజకీయ పరిణామాలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు ధరను ప్రభావితం చేసే ప్రధాన అంశాలుగా చెబుతున్నారు. వెండి ధరలు తగ్గే వరకు వేచి ఉండటానికి బదులుగా క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికల ద్వారా జుఖీలు లేదా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఉత్తమ మార్గం అని వారు అంటున్నారు. వెండి జుఖీ యూనిట్లను స్టాక్‌ల మాదిరిగానే స్టాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. ఈ నిధి వెండిని సురక్షితమైన ఖజానాలలో ఉంచుతుంది లేదా వెండి ధరలను ట్రాక్ చేసే ఆర్థిక సాధనాలలో పెట్టుబడి పెడుతుంది. వెండితో పోలిస్తే, జుఖీలు నిల్వ సమస్యలను, దొంగతన ప్రమాదాలను తొలగిస్తాయి. స్టాక్‌ల మాదిరిగా స్టాక్ మార్కెట్‌లో సులభంగా కొనుగోలు చేయవచ్చు.

# 100 ఏళ్ల క్రితం బంగారం ధర ఎంతో తెలుసా?

## ముత్తాత కొనుంటే ఎంత బాగుండేదో అని బాధపడాల్సిందే..!

వంద సంవత్సరాల క్రితం బంగారం ధర కేవలం రూ.19 (10 గ్రాములకు) మాత్రమే. నేడు అది రూ.1,44,000ల వద్ద ఉంది. అప్పట్లో అలంకరణ వస్తువుగా పరిగణించబడిన పసిడి, ద్రవ్యోల్బణం, ప్రపంచ సంక్షోభాల కారణంగా కాలక్రమేణా భారీ పెట్టుబడిగా మారింది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. ఇప్పుడంటే బంగారం ధర భారీగా పెరిగిపోయింది కానీ, దాదాపు 100 సంవత్సరాల క్రితం ఎంత ఉండేదో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. అంత తక్కువ ఉంటే మన ముత్తాత కొంత బంగారం కొని ఉంచితే ఎంత బాగుండేదో కదా అని బాధపడేంత తక్కువగా ఉంది. అప్పట్లో బంగారం అంటే కేవలం అలంకరణ కోసం మాత్రమే వాడేవారు. అదే బంగారం భవిష్యత్తు తరాలకు భారీ ఆస్తిగా మారుతుందని అప్పట్లో ఎవరూ ఊహించి ఉండరు. నేడు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.144,000 ఉన్నప్పుడు ఉంటుందని తెలిస్తే అప్పట్లో కిలోల కొద్దీ బంగారం కొని ఉంచేవాళ్లు. ఇంతకీ 100 ఏళ్ల క్రితం అంటే 1925లో బంగారం ధర ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం.. 1925లో 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.19. ఆ సమయంలో సగటు వ్యక్తికి ఇది చిన్న మొత్తం కాదు. అయినప్పటికీ పెళ్లిళ్లకు లేదా ఇతర కార్యక్రమాల కోసం ప్రజలు బంగారం కొనేవారు. 1940 ప్రాంతంలో బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.36 నుంచి రూ.50లకు పెరిగింది. 1950 నాటికి బంగారం 10 గ్రాములకు దాదాపు రూ.100లకు



చేరుకుంది. 1970లలో బంగారం ధరలో స్పష్టమైన పెరుగుదల కనిపించింది. 1970లో పది గ్రాముల బంగారం ధర దాదాపు రూ.184 ఉండేది. 1975 నాటికి అది దాదాపు రూ.540లకు పెరిగింది. ఈ దశాబ్దంలోనే బంగారం పొదుపు మార్గం మాత్రమే కాదు, మంచి పెట్టుబడి కూడా అని ప్రజలు గ్రహించారు. 1980లో బంగారం ధరలు తొలిసారిగా వెయ్యి రూపాయల మార్కును దాటాయి. ఆ సమయంలో 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.1,300 ఉండేది. 1990 నాటికి దాదాపు రూ.3,200లకు పెరిగింది. 2000 సంవత్సరంలో 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.4,400 ఉండేది. ఆ తర్వాత ద్రవ్యోల్బణం, ప్రపంచ సంక్షోభాలు బంగారం ధరను మరింత పెంచాయి. 2010లో బంగారం రూ.18,000 దాటింది. 2020 తర్వాత అది బాగా పెరిగి 2024 నాటికి 10 గ్రాములకు దాదాపు రూ.70,000 కి చేరుకుంది. ఇక 2025 అంటే స్వర్ణానికి స్వర్ణయుగంగా చెప్పవచ్చు. ఏకంగా ధర డబుల్ అయింది. నేడు 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.144000లుగా ఉంది.

# అతి తక్కువ పెట్టుబడి.. ప్రతి రోజూ ఆదాయం!

## ట్రెండీ బిజినెస్.. ఇంటిపై కూడా పెట్టుకోవచ్చు!



బాక్స్ క్రికెట్ ప్రస్తుతం ఒక ట్రెండీ, లాభసాటి వ్యాపార ఆలోచన. నగరాల్లో గ్రౌండ్ల కొరత, ఒత్తిడి తగ్గించుకోవడానికి ఆటల ఆవశ్యకత పెరగడంతో, తక్కువ స్థలంలోనే నెట్స్ ఏర్పాటు చేసి, యువత, ఉద్యోగుల కోసం బాక్స్ క్రికెట్ సేవలను అందించవచ్చు. ఒకసారి పెట్టుబడి పెడితే, గంటల ఆధారంగా ఆదాయం పొందవచ్చు. సాధారణంగా బిజినెస్ చేయాలంటే వస్తువులను అమ్మడం, తయారు చేయడం వాటిని అమ్మడం మాత్రమే కాదు. కొన్ని ట్రెండీ బిజినెస్‌లు ఉంటాయి. చాలా మంది అందులో ఏం డబ్బు వస్తుంది అనుకుంటారు. కానీ అందులోనే కనిపించని డబ్బు ఉంటుంది. సరిగ్గా ప్లాన్ చేసి, సెట్ చేసి వదిలేస్తే చాలు.. వన్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్‌తో ప్రతి రోజు ఆదాయం పొందవచ్చు. అలాంటి ఓ బిజినెస్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో వైద్యులు ఉద్యోగులను తమ ఒత్తిడి జీవితంలో నుంచి బయటకు వచ్చేందుకు ఆటలు ఆడమని సలహా ఇస్తున్నారు. అలాగే కార్పోరేట్ ఉద్యోగులు కూడా సాయంత్రం వేళల్లో సరదాగా ఏదో ఒక అవుట్ డోర్, ఇండోర్ గేమ్ ఆడుతున్నారు. మన దేశంలో చాలా మందికి ఇష్టమైన ఆట క్రికెట్. అలాగే చాలా మందికి వచ్చిన ఆట కూడా క్రికెట్టే. అయితే ప్రస్తుతం నగరాల్లో క్రికెట్ ఆడటానికి గ్రౌండ్స్ పెద్దగా లేవు. రోడ్లమీద ఆడినట్లయితే పెద్ద న్యూసెన్స్ అయ్యే అవకాశం ఉంటుంది. వయసులో పెద్దవాళ్లు అయిపోయాక రోడ్డు మీద క్రికెట్ ఆడటం అనేది నామోషీగా కూడా ఉంటుంది. దీని దృష్టిలో ఉంచుకొని ఒక బిజినెస్ ఐడియా ద్వారా దీన్ని ఒక వ్యాపార అవకాశం గా మార్చుకోవచ్చు. బాక్స్ క్రికెట్ ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. చుట్టూ నెట్స్ కట్టి లోపల ఎంచక్కా క్రికెట్ ఆడుకోవచ్చు. ఈ బాక్స్ క్రికెట్ కాన్సెప్ట్ ఏమిటంటే నలువైపులతోపాటు పైన కూడా నెట్ కడతారు. దీనివల్ల బంతి ఎంత బలంగా బారిన ఆ బాక్స్ లోపల ఉంటుంది బయటకు వెళ్ళదు. తక్కువ స్థలంలోనే మీరు ఎంచక్కా క్రికెట్ ఆడుకోవచ్చు. మీకు నచ్చినట్లుగా క్రికెట్ షాట్స్ కొట్టవచ్చు. బంతిని ఎంత బలంగా బాదినా నెట్స్ కు తగిలి మళ్ళీ లోపల పడిపోతుంది. అందుకే ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా ఈ బాక్స్ క్రికెట్ ఆడేందుకు ఇష్టపడుతున్నారు. దీన్ని మీరు ఒక వ్యాపార అవకాశంగా మార్చుకొని డబ్బు సంపాదించుకోవచ్చు. బాక్స్ క్రికెట్ ఒక ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసుకొని అందులో నెట్స్ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. ఖాళీ స్థలాలు దొరకని వారు బిల్డింగ్ పైన టెర్రస్ ఏరియాలో ఈ బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల చక్కగా డబ్బు సంపాదించుకోవచ్చు. గంటల చొప్పున ఈ బాక్స్ క్రికెట్ లో ఆటగాళ్ల నుంచి డబ్బు వసూలు చేయవచ్చు. ఒక గంటకు రూ.500 నుంచి వెయ్యి రూపాయల వరకు చార్జర్ చేయవచ్చు. బౌలింగ్ మిషన్ కూడా ఏర్పాటు చేసి కోచింగ్ సైతం ఇవ్వవచ్చు.

# మన ఆయిల్ కంపెనీలను ఆదుకుంటున్న చిన్న దేశం!

## విస్తీర్ణంలో మహారాష్ట్ర అంత కూడా ఉండదు!




అమెరికా ముడి చమురు నియంత్రణ ప్రయత్నాల మధ్య, భారత్ తన వనరులను వైవిధ్యపరుస్తోంది. 50కి పైగా దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుని, ఇటీవల రష్యాకు ప్రత్యామ్నాయంగా ఈక్వెడార్ నుండి 2 మిలియన్ బారెల్ల ముడి చమురును కొనుగోలు చేసింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు చమురు ధరలను పెంచుతున్నాయి. గత కొన్ని వారాలుగా అమెరికా అధ్యక్షుడు ప్రపంచ ముడి చమురు సరఫరాలను నియంత్రించడానికి చాలా ప్రయత్నాలు చేశారు. వాటిలో రష్యా చమురుపై ఆంక్షలు, ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలు, తరువాత వెనిజులా చమురును స్వాధీనం చేసుకోవడం వంటివి ఉన్నాయి. ఈ ప్రయత్నంలో భారత్ చౌకైన చమురును పొందే ప్రణాళికలకు అనేక సర్దుబాట్లు చేయాల్సి వచ్చింది. ఇది ఒకటి లేదా కొన్ని దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా ప్రయత్నించింది. అందుకే భారత్ ప్రస్తుతం 50కి పైగా దేశాలతో ముడి చమురు ఒప్పందాలను కలిగి ఉందని ఆ దేశ పెట్రోలియం మంత్రి స్వయంగా వెల్లడించారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీశాయి. ఇప్పుడు భారత్ విస్తీర్ణంలో మహారాష్ట్ర కంటే చిన్న దేశం నుండి చమురు కొనుగోలు చేసింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. భారత ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక సంస్థ ఈ చిన్న దేశం నుండి 2 మిలియన్ బారెల్స్ ముడి చమురును కొనుగోలు చేసింది. రాబోయే నెలల్లో ఈ దేశం నుండి మరిన్ని ముడి చమురు కొనుగోలు చేయబడవచ్చని అంచనా. ఇండియన్ ఆయిల్ కార్ప్ మార్చి చివరిలో డెలివరీ కోసం టెండర్ ద్వారా ఈక్వెడార్ ఓరియంటే ముడి చమురు మొదటి సరుకును కొనుగోలు చేసిందని రాయిటర్స్ ఉదహరించిన రెండు వాణిజ్య వర్గాలు తెలిపాయి. రష్యా చమురు కొరతను పాక్షికంగా భర్తీ చేయడానికి దేశంలోని అగ్రశ్రేణి శుద్ధి కర్మాగారం తన చమురు వనరులను విస్తరిస్తోంది. రష్యన్ ఉత్పత్తిదారులు, షిప్పర్లపై ఖూ, యూరోపియన్ యూనియన్ ఆంక్షలు రష్యన్ చమురు దిగుమతులకు అంతరాయం కలిగించాయి, దీని వలన భారతీయ శుద్ధి కర్మాగారాలు ప్రత్యామ్నాయ సరఫరాలను వెతకవలసి వచ్చింది. ఆసక్తికరంగా ఈక్వెడార్ భారతదేశ ఆర్థిక రాజధాని మహారాష్ట్ర కంటే చిన్నది. నివేదిక ప్రకారం ఈక్వెడార్ 283,561 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన దక్షిణ అమెరికా దేశం, మహారాష్ట్ర వైశాల్యం 308,000 చదరపు కిలోమీటర్లు. ప్రస్తుతం మహారాష్ట్ర జనాభా సుమారు 140 మిలియన్లు, అక్కడ నివసిస్తున్న వారి సంఖ్య దాదాపు 18 మిలియన్లు. అంటే మహారాష్ట్ర జనాభా ఈక్వెడార్ కంటే ఏడు రెట్లు ఎక్కువ. ఇంతలో ఈక్వెడార్ మొత్తం **GDP** 130.5 బిలియన్ డాలర్లు. మహారాష్ట్రలో 2026 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర **GDP** 580 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. దీని అర్థం **GDP** పరంగా ఈక్వెడార్ మహారాష్ట్ర కంటే 4.5 రెట్లు పెద్దది.

# అభివృద్ధివైపుగా పిఠాపురం అడుగులు..

## పవన్ కల్యాణ్ నాయకత్వంలో మారుతున్న రూపురేఖలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పిఠాపురం కరుణ, బాధ్యత, నిర్ణయాత్మకతతో సమగ్ర అభివృద్ధి సాధిస్తోంది. పి4 కార్యక్రమంతో క్యాన్సర్ రహిత నియోజకవర్గ లక్ష్యం, దివ్యాంగులకు జన జీవన ఆధార్ మినీ షాపులతో గౌరవప్రదమైన ఉపాధి, ఉచిత దంత వైద్య సేవలు, విద్యా ప్రోత్సాహం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో గణనీయ మార్పు తెస్తోంది. ఇది ఆదర్శ నియోజకవర్గంగా రూపుదిద్దుకుంటోంది. కరుణ, బాధ్యత, నిర్ణయాత్మక నాయకత్వం అనే మూల సూత్రాలతో అభివృద్ధి దిశగా ముందుకుసాగుతున్న పరిపాలనకు ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా, పిఠాపురం ఎమ్మెల్యేగా పదవి బాధ్యలు చేపట్టినప్పటి నుంచి పవన్ కల్యాణ్ తన సొంత నియోగవర్గం అభివృద్ధిపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఆయన దూరదృష్టి నాయకత్వంలో ప్రస్తుతం పిఠాపురం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది.

క్యాన్సర్ నియంత్రిత పిఠాపురం దిశగా

పిఠాపురంలో చేపట్టిన అత్యంత ప్రాముఖ్యమైన కార్యక్రమాల్లో మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ అండ్ హెల్త్ క్యాంప్ కూడా ఒకటి. ఇది ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ా4 కార్యక్రమం కింద అమలు అవుతోంది. ముందస్తు ఆరోగ్య సంరక్షణపై పవన్ కళ్యాణ్ దూర దృష్టికి ప్రేరణగా, ఈ కార్యక్రమం నిలుస్తోంది. ఇది ాఖజ్ఞూ మోడల్ -- ాషతీవవఅఱఅస్త్ర (పరీక్షలు), ుతీమ్‌ఎవత్ (చికిత్స), జుఎబఎ్‌ఱశీఅ (అవగాహన), ాతీవజవత్‌ఱశీఅ (నివారణ) ఆధారంగా రూపొందించబడింది. వచ్చే ఐదేళ్లలో పిఠాపురాన్ని క్యాన్సర్ నియంత్రిత నియోజకవర్గంగా మార్చడమే ఈ కార్యక్రమం లక్ష్యం ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ ఆలస్యంగా గుర్తించబడే సమస్యను ఎదుర్కొనేందుకు, గ్రామస్థాయిలో విస్తృత స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ సర్జన్ డా. తరుణ్, జి.ఎస్.ఎల్, నియో సంస్థలు, షీ ఫౌండేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ





కార్యక్రమం కొనసాగుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ ప్రచారాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర వైద్య సేవలు అందించేందుకు మొబైల్ మెడికల్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

గౌరవంతో కూడిన ఉపాధి: జన జీవన ఆధార్ మినీ షాపులు

రోడ్డు పక్కన ప్రమాదకర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న దివ్యాంగుల దృష్టిలో ఉంచుకొని జన జీవన ఆధార్ మినీ షాపులు అనే కార్యక్రమానికి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. మానవ గౌరవమే కేంద్ర బిందువుగా రోడ్డు పక్కన ప్రమాదకర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న దివ్యాంగులకు శాశ్వతమైన, గౌరవప్రదమైన ఉపాధి కల్పిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు డాక్టర్ బుర్ర దివ్య రాజ్ ా4 ఫ్రేమ్‌వర్క్ కింద శాశ్వతమైన జిందాల్ స్టీల్ మినీ షాపులను ఏర్పాటు చేశారు. "ఒక చిన్న షాప్ ఒక కుటుంబానికి ఆశ" అనే నినాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నవ్వులను తిరిగి తీసుకొచ్చే మెగా ఉచిత దంత వైద్య మిషన్

డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, గత సెప్టెంబర్‌లో మూడు నెలల పాటు ఉచిత దంత ఆరోగ్య సర్వే అండ్ చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ బుర్ర దివ్య రాజ్, డాక్టర్ గన్ని భాస్కర్ రావు నాయకత్వంలో, జి.ఎస్.ఎల్, నియో సంస్థల సహకారంతో ఈ మిషన్ 25,000 కుటుంబాలు, 35 ప్రభుత్వ పాఠశాలలను చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 6,000 మందికి పైగా రోగులకు ఉచిత దంత చికిత్సలు అందించబడింది. అలాగే నియోజకవర్గంలో మొబైల్ డెంటల్ యూనిట్‌ను ప్రారంభించి, వృద్ధులకు డెంటర్లు, పాఠశాల పిల్లలకు దంత సంరక్షణ కిట్లు స్వయంగా అందజేశారు.

వైద్య విద్య, నాయకత్వానికి బలం

ఆరోగ్య విద్యపై తన నిబద్ధతను మరోసారి చాటుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్ లో నిర్వహించిన =ూవీజుూూ 2026 అలుమ్ని సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలుమ్ని నిధులతో నిర్మించనున్న పరిపాలనా భవనానికి శంకుస్థాపన చేసి, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలందించేందుకు వైద్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతతో కూడిన వైద్య నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు.

సంక్రాంతి 2026: ఆదర్శ నియోజకవర్గం దిశగా విజన్

సంక్రాంతి 2026 సందర్భంగా, పిఠాపురాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలన్న తన దృష్టిని పవన్ కళ్యాణ్ మరోసారి వెల్లడించారు. రూ.211 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. పిఠాపురాన్ని శాశ్వత సంక్రాంతి సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ప్రకటించి, జూదం, అక్రమ కార్యకలాపాలను నిరుత్సాహపరిచారు. అదేవిధంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, పారిశుధ్యం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఫలితాలను అందిస్తున్న పరిపాలనా నమూనా

ముందస్తు ఆరోగ్య సంరక్షణ నుంచి గౌరవప్రదమైన ఉపాధి, విద్య నుంచి సాంస్కృతిక పునరుజ్జీవనం వరకు, ఈ కార్యక్రమాలన్నీ దూరదృష్టి , అమలుకు మధ్య ఉన్న సమన్వయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ నాయకత్వం, డాక్టర్ బుర్ర దివ్య రాజ్ అలసటలేని క్షేత్రస్థాయి కృషితో, పిఠాపురం భారతదేశంలోనే అత్యంత ప్రగతిశీల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటిగా వేగంగా ఎదుగుతోంది. కరుణతో కూడిన నాయకత్వం, నిర్ణయాత్మక చర్యలే నిజమైన మార్పుకు పునాది అని ఇది నిరూపిస్తోంది.

# రామ డోలి ఉత్సవం గురించి తెలుసా..?

### 50 అడుగుల ఎత్తు ఊయలలో బాలలను ఊపుతారు..



అరకు లోయలో గిరిజన సాంప్రదాయ రామ డోలి ఉత్సవం ఘనంగా జరిగింది. గిరిజన ఆచార వ్యవహారాలు ప్రతిబింబించేలా వేడుక నిర్వహించారు. పూర్వికుల కాలంనాటి ఆచార వ్యవహారాలకు విలువనిస్తూ సాంప్రదాయాలను గౌరవిస్తూ సాగిన ఈ ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు భారీగా హాజరయ్యారు. ఏడేళ్లకోసారి బస్కీలో రామడోలి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.. అల్లూరి జిల్లా అరకులోయ మండలం బస్కి గ్రామంలో రామ డోలి వేడుకలు నిర్వహిస్తారు. ఏడేళ్ల కోసారి నిర్వహించే ఉత్సవాల వెనుక.. ప్రాచీన కథ ఉంది. పూర్వం ఒడిస్సాలోని ఒంద్రుగడ్డ అనే గ్రామంలో ఈ వేడుకలు జరిగేవి. ఈ పండుగను పుష్ పోరబ్ అని ఒడియాలో అంటారు. ధనలక్ష్మీ రూపంలో ఉన్న పాడిపంటలను ఇంటికి తెస్తున్న సందర్భంగా ఒడిశాలో ఇలా ఉత్సావం నిర్వహించడం ఆనవాయితీ. ప్రస్తుతం ఉన్న అల్లూరి జిల్లాలోని అరకులోయ గతంలో ఒడిస్సాలో కలిసి ఉండేది. బస్కివాసులు.. రామ డోలి ఉత్సవాల్లో పాల్గొనేవారు. కాలక్రమమైన ఆ ఉత్సవాన్ని ఇప్పుడు బస్కీ లో గిరిజనులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.

బాలలను గుహలో పెట్టి నిష్టతో..

ఈ వేడుకలో భాగంగా.. ఆనాటి రాముడి చరిత్ర, జీవిత గాధను ప్రతిబింబించేలా ఉత్సవాలు నిర్వహిస్తారు. పదేళ్ల లోపు వయసున్న నలుగురు బాలలను రామలక్ష్మణ భరత శత్రుజ్ఞులుగా ముస్తాబు చేస్తారు. ఉత్సవాల ముందు రోజు నుంచి ఓ గుహలో ఆ నలుగురు బాలలను ఉంచి పూజలు చేస్తారు. ఈ సందర్భంగా బాలలంతా నిష్టతో ఉపవాసం చేస్తారని బస్కికి చెందిన బాలదేవ్ చెప్పారు.. మరుసటి రోజు పండుగను సాంప్రదాయ బద్ధంగాౌ వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు గుహలో ఉన్న ఆ నలుగురు బాలలను మేళ తాళాలతో.. రామ డోలి నిర్వహించే ప్రాంతానికి తీసుకువచ్చారు. ఆ తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించి.. నలుగురు బాలలను 50 అడుగుల ఎత్తులో కట్టిన ఊయలలో ఊపారు.

**ఆ ఊయలకు ప్రత్యేకత..**

వాస్తవానికి ఈ భారీ ఎత్తులో ఉన్న ఈ ఊయల వెనుక కూడా ప్రత్యేకత ఉంది. ఊయలకు కట్టే ఎత్తైన మానులను.. మామిడి కలలను వినియోగిస్తారు. ఏడేళ్ల క్రితం ప్రత్యేకంగా పూజలు చేసి ఆ చెట్లను పెంచుతారు. ఆ చెట్టు కలపనే ఈ ఉత్సవాలకు వినియోగించడం ఆనవాయితీ అన్నారు బస్ కి గ్రామ పెద్ద రామారావు. ఇలా వేడుకలు నిర్వహించడం వల్ల.. తమ గ్రామానికి అరిష్టం తొలగి.. పాడి పంటలు పుష్కలంగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని నమ్మకం. బస్కీలో జరిగిన రామడోలి ఉత్సవానికి.. వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు హాజరయ్యారు. ఉత్సాహంగా దింసా నృత్యాలతో ఆడి పాడారు. సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# వారెవ్వా.. భలే పోటీలు భయ్యా.. అలా చూస్తూ ఉండిపోవాల్సిందే..

ప్రకాశం జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ఎడ్లపోటీలు, పొట్టేళ్ళ పోటీలకు దీటుగా సముద్రతీరంలో పడవ పోటీలు, ఈత పోటీలు నిర్వహించారు. కొత్తపట్నం మండలం మన్నూరు పెద్దపాలెం గ్రామంలో మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా సముద్రంలో మత్స్యకారుల పడవల పోటీలు, ఈతల పోటీల్లో పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే పల్లెల్లో సందడి నెలకొంటుంది. ఘుమఘుమలాడే పిండివంటలతో పాటు పంట చేతికొచ్చిన దశలో చేసుకునే పొంగళ్ళు, విందు, వినోద కార్యక్రమాలతో పల్లెలు కొత్తరూపును సంతరించుకుంటాయి. అయితే భూమితో, పంటలతో సంబంధం లేని సముద్రంలో వేటతో జీవనం సాగించే మత్స్యకారులు వినూత్నంగా పడవ పోటీలు, ఈత పోటీలు నిర్వహిస్తూ సంక్రాంతి సంబరాలకు మరింత వన్నె తెస్తున్నారు. పల్లెల్లో ఎడ్లపోటీలు, పొట్టేళ్ళ పోటీలు, కోళ్ళ పందేలు జోరుగా సాగుతుంటే తమకు జీవనాధారమైన సముద్రంలో పడవ పోటీలు, ఈత పోటీలు నిర్వహిస్తూ మత్స్యకార సంఘాలు పండగను మరింత శోభాయమానంగా నిర్వహించుకుంటున్నారు. ప్రకాశం జిల్లాలో సంక్రాంతి సందర్భంగా ఎడ్లపోటీలు, పొట్టేళ్ళ పోటీలకు దీటుగా సముద్రతీరంలో పడవ పోటీలు, ఈత పోటీలు నిర్వహించారు. కొత్తపట్నం మండలం మన్నూరు పెద్దపాలెం గ్రామంలో మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో



సంక్రాంతి సంబరాలలో భాగంగా సముద్రంలో మత్స్య కారుల పడవల పోటీలు, ఈతల పోటీల్లో పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.. సముద్రంలో కిలో మీటరు దూరంలో ఓ మరబోటును ఉంచారు.. తీరం నుంచి పడవలు ఆ బోటు వరకు వెళ్ళి తిరిగి వెనక్కి రావాలి.. ఎవరు ముందు వస్తే వారు గెలిచినట్టౌ ఈ పడవల పోటీల్లో గెలిచిన వారికి మొదటి బహుమతికిగా 15 వేల రూపాయలు, రెండో బహుమతిగా 10 వేల రూపాయలు, మూడో బహుమతిగా 5 వేల రూపాయలు అందించారు. అలాగే ఈత పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5 వేల రూపాయలు, రెండో బహుమతిగా 3 వేల రూపాయలు, మడో బహుమతిగా 2 వేల రూపాయలు అందించారు. 2022లో తొలిసారి చీరాలలో ఆ తరువాత అనకాపల్లిజిల్లాలో, ఈ ఏడాది ప్రకాశంజిల్లా మన్నూరు గ్రామంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. మత్స్యకారుల జీవనాధారమైన సమద్రంలో ఈ పడవ పోటీలు నిర్వహించడం ద్వారా మత్స్యకారులకు వినోదం పంచేందుకు ఈ పడవ, ఈత పోటీలు నిర్వహిస్తున్నట్టు మత్యకార సంక్షేమ సమితి నాయకులు సున్నపు తిరుపతిరావు, రేవు చలపతి వర్మ తెలిపారు.

# ఇది కదా రేసంటే.. లైన్ దాటితే అంతే.. ట్రాక్టర్లతో అద్భుత ప్రదర్శన..

సంక్రాంతి సందర్భంగా బాపట్ల జిల్లా యర్రంవారిపాలెంలో జరిగిన వినూత్న రివర్స్ ట్రాక్టర్ డ్రైవింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ పందాలకు భిన్నంగా జరిగిన ఈ పోటీల్లో డ్రైవర్లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కీర్తిశేషులు యర్రం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు. గ్రామస్తులు ఉత్సాహంగా తిలకించిన ఈ పందెం, డ్రైవింగ్ మెలకువలకు కొత్త నిర్వచనం ఇచ్చింది. పల్లెటూర్లలో పండగలప్పుడు బరువులు ఎత్తడం, తాడు లాగడం, కొబ్బరికాయ విసరడం వంటి పందాలు నిర్వహిస్తూ ఉంటారు .అలానే ఎడ్లతో బండలు లాగించడం, పరిగెత్తించడం వంటి పందేల చూస్తూ ఉంటాం.. ఇక గుర్రాల రేసులు, బైక్ రేసులు, కార్ రేసులు కూడా సిటీల్లో చూస్తూ ఉంటాం. ఇలా పందేలు ఏవి చూసినా ముందుకు వెళ్లడమే టార్గెట్. బైక్స్, కార్ రేసింగ్స్ ఏవైనా ఆయా వాహనాలు మంచి కండీషన్‌లో ఉంటే ముందకు ఎవరైనా నడిపిస్తారు. కానీ రివర్స్ నడపడం అంటే.. అదీ కూడా



సెలెక్టెడ్ లైన్ల మధ్య వేగంగా నడపడం అంటే మామూలు విషయమా.. దానికి అనుభవంతో పాటు మంచి స్కిల్ కూడా అవసరం.

**టాక్టర్ రివర్స్ డ్రైవింగ్ పోటీలు**

అయితే బాపట్ల జిల్లా కారంచేడు మండలం యర్రంవారిపాలెం గ్రామంలో ఈ సారి అన్నింటికి బిన్నంగా ట్రాక్టర్ రివర్స్ డ్రైవింగ్ పోటీలు నిర్వహించారు. యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్, కీర్తి శేషులు యర్రం వెంకటరెడ్డి జ్ఞాపకార్ధం గ్రామంలో రివర్స్ ట్రాక్టర్ డ్రైవింగ్ పోటీలను ఒంగోలు పార్లమెంట్ వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి జెండాను ఊపి ప్రారంబించారు.

**పోటీ రూల్స్ ఏంటంటే.**

ముగ్గులతో గీసిన గీతలను దాటకుండా, ఒక్క నిమిషంలో రివర్స్ ఎక్కువ దూరం ఎవ్వరు నడిపితే వాళ్లు గెలిచనట్లు లెక్క . విన్నర్స్‌కు ఫస్టు ప్రైజు 6 వేలు, సెకండ్ ప్రైజ్4 వేలు, థర్డ్ ప్రైజ్ 2 వేలు ఇస్తున్నారు. దీంతో గ్రామంలో ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు తెగ పోటీ పడ్డారు. చాలామంది గీతలు తొక్కి ఔట్ అయిపోయారు. కొద్ది మంది మాత్రమే ఈ పోటీలో విజేతలుగా నిలిచారు.

విజేతలు వీరే

ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామస్తులు బహుమతులు అందించారు. ట్రాక్టర్ రివర్స్ డ్రైవింగ్లో గ్రామానికి చెందిన యర్రం దశరధరామిరెడ్డి ప్రధమ స్తానం, చిమటా ఇమ్మానుయేలు ద్వితీయ స్తానం, వరికూటి కోటిరెడ్డిలు తృతీయ స్థానాలు సాదించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు ఆశక్తిగా తిలకించారు.

క్రీడా వాయిస్

# మరో 299 పరుగులు..

## టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించనున్న బీహార్ సంచలనం



బీహార్ యువ సంచలనం, రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించేందుకు అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటికే తన మెరుపు బ్యాటింగ్‌తో దిగ్గజాల రికార్డులను తుడిచిపెట్టేస్తున్న ఈ 14 ఏళ్ల కుర్రాడు.. ఇప్పుడు టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా నిలిచేందుకు సిద్ధమయ్యాడు. భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగిపోతుందా అదే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు.

ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు.ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.

### రోహిత్, విరాట్‌లకే దిమ్మతిరిగే

# షాకిచ్చిన ఫ్యూచర్ స్టార్..



రెండో వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు తీవ్రంగా నిరాశ పరిచారు. భారీ ఇన్నింగ్స్ ఆడతారనుకునేలోపే పెవిలియన్ చేరారు. అయితే, వీరిద్దరని ఔట్ చేసిన కివీస్ ఫ్యూచర్ స్టార్ సంచలనంగా మారాడు.

భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఒక కొత్త పేరు మారుమోగుతోంది. అతడే క్రిస్టియన్ క్లార్క్ రాజ్‌కోట్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటింగ్ దిగ్గజాలైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఔట్ చేసి ఒక్కసారిగా ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. కేవలం తన రెండో వన్డేలోనే ఈ ఘనత సాధించడం విశేషం.ఒకే స్పెల్‌లో ముగ్గురు స్టార్ల వికెట్లు..!

రాజ్‌కోట్ వన్డేలో కివీస్ పేసర్ క్రిస్టియన్ క్లార్క్ అద్భుతమైన బౌలింగ్‌తో భారత టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు.

రోహిత్ శర్మ వికెట్: ప్రమాదకరంగా మారుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (24)ను క్లార్క్ తన అద్భుతమైన లెంగ్త్ బంతితో పెవిలియన్ చేర్చాడు.

విరాట్ కోహ్లీ వికెట్: క్రీజులో సెట్ అవుతున్న కింగ్ కోహ్లీ (23)ని క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు.

శ్రేయస్ అయ్యర్: వీరిద్దరితో పాటు శ్రేయస్ అయ్యర్‌ను కూడా అవుట్ చేసి, మొత్తం 8 ఓవర్లలో 56 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు.

ఎవరీ క్రిస్టియన్ క్లార్క్?..

24 ఏళ్ల క్రిస్టియన్ క్లార్క్ న్యూజిలాండ్‌లోని వైకాటో ప్రాంతానికి చెందినవాడు. అతను 2020 అండర్-19 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్ తరఫున ఆడి వెలుగులోకి వచ్చాడు. ఆ టోర్నీ క్వార్టర్ ఫైనల్లో వెస్టిండీస్‌పై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును సెమీస్‌కు చేర్చి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

అరంగేట్రం: 2026 జనవరి 11న వడోదరలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌తోనే వన్డేల్లోకి అడుగుపెట్టాడు.

దేశవాళీ రికార్డు: న్యూజిలాండ్ దేశవాళీ క్రికెట్‌లో 'నార్తర్న్ డిస్ట్రిక్ట్స్ తరఫున ఆడుతున్నాడు. లిస్ట్-ఎ క్రికెట్‌లో ఇప్పటివరకు 36 మ్యాచ్‌ల్లో 56 వికెట్లు తీశాడు. ఇందులో ఒక సెంచరీ కూడా ఉండటం విశేషం. కుడిచేతి వాటం మీడియం ఫాస్ట్ బౌలర్ అయిన క్లార్క్, బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు.

భవిష్యత్తు స్టార్‌గా గుర్తింపు..

న్యూజిలాండ్ సీనియర్ బౌలర్లు టిమ్ సౌథీ, ట్రెంట్ బౌల్ట్ వంటి వారు లేని సమయంలో.. క్లార్క్ తన ప్రతిభను చాటుకోవడం కివీస్ జట్టుకు శుభపరిణామం. ముఖ్యంగా భారత గడ్డపై కోహ్లీ, రోహిత్ వంటి మేటి ఆటగాళ్లను అవుట్ చేయడం ద్వారా అతను తనలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చాటాడు.

# సచిన్ రికార్డు బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ..









వయసు పెరుగుతున్నా కోహ్లీలోని కసి ఏమాత్రం తగ్గలేదు. రికార్డులు ఆయన వెంటే వస్తున్నాయి అనడానికి ఈ విజయాలే నిదర్శనం. కింగ్ కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే క్రికెట్ చరిత్రలో మరిన్ని అద్భుతాలు నమోదు కావడం ఖాయం. భారత క్రికెట్ దిగ్గజం, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట దశాబ్దాలుగా ఉన్న ఒక భారీ రికార్డును కోహ్లీ అధిగమించారు. 2026 జనవరిలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్‌లో జరిగిన రెండో వన్డేలో కోహ్లీ ఈ ఘనత సాధించారు. న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారతీయ బ్యాటర్‌గా ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ (1,750 పరుగులు) అగ్రస్థానంలో ఉండేవారు. అయితే, తాజా మ్యాచ్‌లో కోహ్లీ తన మొదటి బంతికే ఫోర్ కొట్టడం ద్వారా సచిన్ రికార్డును దాటేశారు. న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగులు చేసిన టాప్-3 ప్లేయర్లలో 1. రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా): 1,971 పరుగులు, 2. విరాట్ కోహ్లీ (భారత్): 1,751ం పరుగులు (కేవలం 35 ఇన్నింగ్స్‌ల్లో), 3. సచిన్ టెండూల్కర్ (భారత్): 1,750 పరుగులతో నిలిచారు. ప్రస్తుతం కోహ్లీ ప్రపంచవ్యాప్తంగా రికీ పాంటింగ్ తర్వాత రెండో స్థానంలో ఉన్నారు. కోహ్లీ ఉన్న ఫామ్ చూస్తుంటే త్వరలోనే పాంటింగ్ రికార్డును కూడా తుడిచిపెట్టేలా కనిపిస్తున్నారు. ఈ ఒక్క రికార్డు మాత్రమే కాదు, గత వారం రోజులుగా కోహ్లీ రికార్డుల వేట కొనసాగిస్తూనే ఉన్నారు. 28,000 అంతర్జాతీయ పరుగులు: వడోదరలో జరిగిన మొదటి వన్డేలో కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 28 వేల పరుగుల మైలురాయిని అత్యంత వేగంగా (624 ఇన్నింగ్స్‌లు) చేరుకున్న ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించారు. సచిన్ (644 ఇన్నింగ్స్‌లు) రికార్డును ఇక్కడ కూడా కోహ్లీ బ్రేక్ చేశారు.

**రెండో అత్యధిక రన్ స్కోరర్:** శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర (28,016)ను దాటి, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచారు. ఇప్పుడు ఆయన ముందు కేవలం సచిన్ (34,357) మాత్రమే ఉన్నారు. ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ తిరిగి నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తన సహచర ఆటగాడు రోహిత్ శర్మను వెనక్కి నెట్టి, 2021 జూలై తర్వాత మళ్ళీ అగ్రస్థానానికి చేరుకోవడం విశేషం. 37 ఏళ్ల వయసులో కూడా వరుసగా ఐదు వన్డేల్లో 50 ప్లస్ స్కోర్లు సాధించి కోహ్లీ తన సత్తా చాటుతున్నారు.

సినీ వాయిస్ CINEMA

# ఇట్స్ అఫీషియల్..

**బ్లాక్ బస్టర్ డైరెక్టర్‌తో అల్లు అర్జున్.. - అంచనాలు పెంచేసిన గ్లింప్స్..**




స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సినిమాలపై ఇప్పుడు భారీగానే అంచనాలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. పుష్ప 1, 2 తర్వాత బన్నీ క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. దీంతో ఇప్పుడు తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాజాగా తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు బన్నీ. పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. పుష్ప 2 బ్లాక్ బస్టర్ తర్వాత వరుస సినిమాలను అనౌన్స్ చేస్తున్నారు. ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ ఓ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ హైప్ మధ్య రూపొందిస్తున్న ఈ మూవీలో దీపిక పదుకొణె కథనాయికగా నటిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో మూవీని అనౌన్స్ చేశారు బన్నీ. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించనున్నారు. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మించనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ ఆసక్తికర గ్లింప్స్ షేర్ చేశారు. ప్రస్తుతం లోకేష్, అల్లు అర్జున్ కాంబోలో వస్తున్న సినిమాకు ఎఎ23 వర్కింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. వీరిద్దరి కాంబో గురించి కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ముందే నుంచే ఈ ప్రాజెక్ట్ పై హైప్ నెలకొంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఈ మూవీ షూటింగ్ స్టార్ కానున్నట్లు తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ సినిమాల గురించి చెప్పక్కర్లేదు. ప్రతిసారీ విభిన్న కంటెంట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద తుఫాను సృష్టించారు. ఇటీవలే రజినీకాంత్, నాగార్జునతో కలిసి కూలీ సినిమాను రూపొందించారు. ఇప్పుడు బన్నీతో కలిసి బ్లాక్ బస్టర్ రెడీ చేస్తున్నారు.

# హీరోయిన్ రంభకు ఇంత పెద్ద కూతురు ఉందా..?

**అందంలో తల్లిని మించిపోయింది..**

హీరోయిన్ రంభ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు తెలుగు సినిమా ప్రపంచాన్ని ఊపేసింది. విజయవాడకు చెందిన రంభ అసలు పేరు విజయలక్ష్మి. 15 ఏళ్లకే కథనాయికగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోయింది. తాజాగా రంభ షేర్ చేసిన ఫ్యామిలీ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.

తెలుగు సినిమా ప్రపంచాన్ని శాసించిన హీరోయిన్లలో రంభ ఒకరు. ఆమె గురించి టాలీవుడ్ సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. 1992లో విడుదలైన మలయాళ చిత్రం సర్గంతో వెండితెరెకు పరిచయమైంది. తెలుగులో ఈవీవీ సత్య నారాయణ తెరకెక్కించిన ఆ ఒక్కటీ అడక్కు సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత వరుస అవకాశఆలు అందుకుంటూ స్టార్ డమ్ సంపాదించుకుంది. అప్పట్లో గ్లామర్ బ్యూటీగా పేరు సంపాదించుకుంది. ఒకప్పుడు స్టార్ హీరోలకు జోడిగా ఇండస్ట్రీని షేక్ చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే కెనడాకు చెందిన వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుని.. సినిమాలకు గుడ్ బై చెప్పేసింది రంభ. ఈ దంపతులకు ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నాడు. తాజాగా తన పెద్ద కూతురు బర్త్ డే సెలబ్రేషన్స్ ఫోటోస్ షేర్ చేసింది రంభ. అందులో ఆమె కూతురు చాలా అందంగా.. అచ్చం తల్లిలాగే చూడముచ్చటగా కనిపిస్తుంది. ప్రస్తుతం రంభ షేర్ చేసిన ఫోటోస్ ఇన్ స్టాలో వైరలవుతున్నాయి. ముఖ్యంగా రంభ పెద్ద కూతురు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న రంభ.. ఇప్పుడు అవకాశం వస్తే రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది.



# సునీల్ స్థానంలో 90స్ హీరో..

**మిరాకిల్ మూవీతో రీఎంట్రీ.. కారణం ఏంటంటే..**




మిరాకిల్ అనే చిత్రం నుంచి సునీల్ అనూహ్యంగా తప్పుకున్నారు. ఆయన స్థానంలో అనూహ్యంగా 90స్ లో మనందరినీ అలరించిన ఓ స్మార్ట్ హీరో తెరపైకి వచ్చారు. ఆ హీరో ఎవరు, సునీల్ తప్పుకోవడానికి కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. సంక్రాంతి పండక్కి ఈ సినిమా నుంచి ఆసక్తికర అప్డేట్ ఇవ్వనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సంక్రాంతి పండక్కి సినీప్రియులను ఆకట్టుకునేందుకు రెడీ అయ్యారు దర్శకుడు ప్రభాస్ నిమ్మల. ఆయన తెరకెక్కిస్తున్న సినిమా మిరాకిల్. ఈ చిత్రాన్ని సైదా ఫామిల్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై రమేష్ ఇగ్గిడి, చందర్ గౌడ్ ప్రొడ్యూసర్స్ గా నిర్మిస్తున్నారు. సత్య గ్యాంగ్, ఫైటర్ శివ చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో మిరాకిల్ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ ఈ చిత్రం ఒక యునిక్ కాన్సెప్ట్ తో ఇప్పటి వరకు రాని కథ తో చేస్తున్నట్టు దర్శకుడు తెలిపాడు. అయితే ఈ చిత్రంలో ముందుగా ఇద్దరు హీరోల్లో ఒకరుగా సునీల్ ను ఫిక్స్ చేశారు. అయితే సునీల్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో అనుకున్న విధంగా డేట్స్ అడ్జెస్ట్ కాలేదట. అందుకే ఆయన స్థానంలో 90స్ హీరో రోజాపూలు ఫేమ్ శ్రీరామ్ ను ఫిక్స్ చేశారు. 21 నుంచి జరగబోయే రెండో షెడ్యూల్ లో శ్రీరామ్ మీద కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో కథనాయకుడుగా రణధీర్ భీసు, కథనాయకులుగా హెబ్బా పటేల్, ఆకాంక్షలు చేస్తున్నట్టు దర్శకుడు తెలిపారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా మరో హీరో శ్రీ రామ్, మరో ముఖ్య పాత్రలో సీనియర్ యాక్టర్ సురేష్ , విలన్ గా నూతన నటుడు నాయుడు , జన కొల్లి ,యోగి కాత్రే , విజయ్ సూర్య, ఇంతియాజ్ , సాయి బాబా,దిల్ రమేష్, జాన్సీ , సూర్య నారాయణ, శ్రీదర్ , శ్రీకాంత్, శివ, ఆమని, హైమావతి, బెజవాడ మస్తాన్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నట్టు మూవీ టీం తెలిపింది. ఈ చిత్రానికి కెమెరా సురేందర్ రెడ్డి, ఎడిటింగ్ విశ్వనాథ్, మ్యూజిక్ ప్రభాస్, లిరిక్స్ రాంబాబు గోశాల, ఫైట్స్ శ్రీను చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను జనవరి 16న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించి, పండుగ జోష్‌ను మరింత పెంచింది చిత్రయూనిట్. ఈ చిత్రంపై ఇండస్ట్రీలో ఇప్పటికే పాజిటివ్ వైబ్స్ మొదలయ్యాయి. ఈసారి యాక్షన్‌కు ఫ్యామిలీ ఎమోషన్స్‌ను మేళవించి ఒక యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

# భోగి పోస్ట్.. పవన్ ఫ్యూచర్ ప్లానేంటి?



టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫ్యూచర్ ప్లాన్ పై ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. అటు సినిమాలు, ఇటు పాలిటిక్స్ ను ఒకే రేంజ్ లో ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా యాక్టివ్ గా ఉండాలనే ఆలోచనలో పవన్ ఉన్నారని టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. గత కొంతకాలంగా ఆ విషయాన్ని పరోక్షంగా చెబుతూ వస్తున్నారు పవన్. ఇప్పుడు భోగి సందర్భంగా జరిగిన కీలక భేటీతో ఆ చర్చలకు మరింత బలం చేకూర్చారు. తాజాగా పవన్ కళ్యాణ్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత, ప్రముఖ నిర్మాత విశ్వ ప్రసాద్ ను కలిశారు. ఆ మీట్ లో రాబోయే రోజుల్లో చేయబోయే సినిమాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై కొత్త ప్రాజెక్టులు ప్రారంభించే అంశం, అలాగే పవన్ నటుడిగా కొన్ని సినిమాల్లో నటించే అవకాశాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది. ఆ భేటీకి సంబంధించిన విషయాలను పవన్ ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "భోగి అనే శుభ రోజున కొత్త ప్రారంభాలకు నాంది పలుకుతూ, రాబోయే ప్రాజెక్టులపై ఇప్పటికే జరిగిన చర్చలు ముందుకు తీసుకెళు_న్నాం" అని పేర్కొంది. దీంతో ఆ పోస్ట్ వైరల్ గా మారి కొత్త చర్చలకు దారితీసింది. నిజానికి పవన్ ఇప్పటికే ఎస్ఆర్‌టీ ఎంటర్టైన్మెంట్స్ తో మూవీ చేస్తున్నట్లు ఇటీవల అనౌన్స్మెంట్ వచ్చింది. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రామ్ తాళ్లూరి ఆ సినిమాను నిర్మించనున్నారు. పవన్ జనసేన పార్టీలో చురుకైన నేతగా పేరొందిన ఆయన.. పవన్ తో మూవీ చేయనున్నారు. అదే సమయంలో ప్రస్తుతం కేవీఎన్ ప్రొడక్షన్స్ కూడా పవర్ స్టార్ తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఆ బ్యానర్ ఇప్పటికే పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆ సంస్థతో పవన్ చేయనున్నారని వినికిడి. అయితే ఇప్పుడు విశ్వప్రసాద్ తో భేటీ ప్రకారం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో పవన్ కలిసి పని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ బ్యానర్ తో కూడా ప్రాజెక్ట్ ఖరారయ్యే సూచనలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అది నటుడిగా.. లేక సహ నిర్మాతగా అన్నది క్వశ్చన్ మార్క్. కానీ పాలిటిక్స్ వల్ల బిజీగా ఉండటం వల్ల నటుడిగా చాలా సినిమాలు చేయకుండా, ఎంపిక చేసిన ప్రాజెక్టులకే పరిమితం కావాలనే ఆలోచనలో ఉన్నారట. అదే సమయంలో పవన్ నిర్మాతగా చురుగ్గా ఉండాలని భావిస్తున్నారు. కొందరు నిర్మాతలతో కలిసి సినిమాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలా అయితే సినిమాలపై ఆసక్తి కొనసాగిస్తూనే, రాజకీయ బాధ్యతలకు ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చనే యోచనలో ఉన్నారని వినికిడి. మరి రాబోయే రోజుల్లో ఎలాంటి నిర్ణయాలను పవన్ తీసుకుంటారో వేచి చూడాలి.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL